## సీటీఓ ఆఫ్ కంప్యూట్

ఉదయ్ రుద్రరాజుకు కీలక పదవి

కంపెనీలో ఒక సంవత్సరం పాటు 'హెడ్ ఆఫ్ కంప్యూట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్'గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించిన అనంతరం, ఆయనను 'సీటీఓ ఆఫ్ కంప్యూట్'గా

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ప్రత్యేక అధికారుల నియామకం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రతికూల వాతావరణ (సీజనల్) పరిస్థితులను పర్యవేక్షించేందుకు, ఉమ్మడి జిల్లాలకు 10 మంది ఐఏఎస్ అధికారులను.. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక అధికారులుగా నియమించింది. హైదరాబాద్ -- జయేష్ రంజన్, ఐఏఎస్, రంగారెడ్డి -- వికాస్ రాజ్, ఐఏఎస్, కరీంనగర్ -- బెన్హర్ మహేష్ దత్ ఎక్కా, ఐఏఎస్, మెదక్ -- వాణీ ప్రసాద్, ఐఏఎస్, నిజామాబాద్ --

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 20 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 135 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: పాడ్యమి - 11:53:40 వరకు నక్షత్రంపుష్యమి - 21:47:53 వరకు కరణంబవ - 11:53:40 వరకు, బాలవ - 22:21:00 వరకు పక్షంశుక్ల యోగంహర్షణ - 08:04:35 వరకు, వజ్ర - 28:30:30 వరకు

blished from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





# ఫిఫా వరల్డ్ కప్ 2026 విజేతగా స్పెయిన్

### ఫెర్రాన్ తోర్రెస్ గోల్‌తో స్పెయిన్ చరిత్ర

### ఫైనల్లో అర్జెంటీనాపై సూపర్ విక్టరీ

### 1-0 గోల్ తేడాతో సంచలన విజయం

ఫిఫా వరల్డ్ కప్ 2026 మెగా ఫైనల్ లో ఒక అన్-బిలీవబుల్ సస్పెన్స్ డ్రామా చోటుచేసుకుంది. 10 మందితో పోరాడిన అర్జెంటీనాను ఎక్స్‌ట్రా టైమ్ 106వ మినిట్ లో సబ్‌స్టిట్యూట్ స్ట్రైకర్ ఫెర్రాన్ టోర్రెస్ కొట్టిన మైండ్ బ్లోయింగ్ గోల్ తో స్పెయిన్ 1-0 తేడాతో ఓడించి వరల్డ్ కప్ ను ముద్దాడింది. ఈ విక్టరీతో లా రోజా 2010 తర్వాత మళ్లీ తన హిస్టరీలోనే సెకండ్ వరల్డ్ కప్ టైటిల్ ను సొంతం చేసుకుంది. సరిగ్గా 16 ఏళ్ల కిందట జొహన్నెస్‌బర్గ్ లో ఆండ్రెస్ ఇనియెస్టా ఎక్స్‌ట్రా టైమ్ గోల్ తో నెదర్లాండ్స్ ను ఓడించిన సీన్ ప్రెజెంట్ న్యూయార్క్ లో రిపీట్ అయింది. స్పెయిన్ ఈ మ్యాచ్ లో కంప్లీట్ గా మిగతా 12 లో..

ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది క్రీడాభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఫిఫా ప్రపంచకప్ 2026 గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ అత్యంత రసవత్తరంగా ముగిసింది. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, స్పెయిన్ జట్ల మధ్య జరిగిన ఈ హై-వోల్టేజ్ ఫైట్‌లో స్పెయిన్ 1-0 గోల్ తేడాతో సంచలన విజయం సాధించింది. దాదాపు 16 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత స్పెయిన్ ఫుట్‌బాల్ జట్టు మళ్లీ ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించి ట్రోఫీని కైవసం చేసుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచి ముగిసే వరకు స్పెయిన్ ఆటగాళ్లు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ అర్జెంటీనాను గట్టి ఒత్తిడిలోకి నెట్టారు.



# ఆమోదం పొందేనా?



- డీలిమిటేషన్ బిల్లుపై ఉత్కంట
- బిల్లుపై కేంద్రం వ్యూహాలకు పదును
- బిల్లును ఆమోదింపజేసుకునేలా స్కెచ్
- ప్రతిపక్షాల మద్దతుతో ఎన్‌డీఏకి బలం
- మరో 8 కీలక బిల్లులను ప్రవేశపెట్టే చాన్స్
- ఈసారి వాడీవేడీగా సాగనున్న సమావేశాలు
- కేంద్రాన్ని నిలదీయనున్న ప్రతిపక్షాలు
- నీట్ పేపర్ లీక్ పై సమరానికి సిద్ధం
- అయోధ్య వివాదంపై చర్చకు పట్టు

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నేటి నుంచి జరగనున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగనున్న ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం 8 బిల్లులను సిద్ధం చేసింది. ముఖ్యంగా సోమవారమే పార్లమెంట్ ముందుకు రెండు కీలక బిల్లులు రానున్నాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 33 నుంచి 37 కు పెంచుతూ రూపొందించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. వందేమాతరం గేయానికి జాతీయగీతం హోదా కల్పిస్తూ రూపొందించిన బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కేంద్రం కోరింది. మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీకేజీ సహా పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. ఈ మేరకు కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో మిగతా 2 లో..

### అఖిలపక్ష సమావేశం నుంచి

## విపక్షాల వాకౌట్

- భేటీలో నిరసన వ్యక్తం చేసిన ప్రతిపక్షాలు
- టీఎంసీ ఎంపీలకు ఆహ్వానంపై మండిపాటు
- ఎన్‌సీపీఐకి ఆహ్వానంపై తీవ్ర అభ్యంతరం
- రెబల్ ఎంపీలకు ఆమోదం లేదని వాదన
- గుర్తింపు కోరిన పార్టీలను పిలిచాం: కేంద్రం
- ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీఐ



పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీలకు సమావేశానికి ఆహ్వానం ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రతీకాత్మకంగా సమావేశం నుంచి వాకౌట్ మిగతా 2 లో..

# ప్రజల దగ్గరకు వెళ్ళండి

- గాంధీ భవన్‌కి రావొద్దు..
- సమస్యల్ని పట్టించుకోవట్లేదు
- సర్ పై అప్రమత్తమవ్వండి
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- మంత్రులకు సీఎం సూచన
- పలువురిపై రేవంత్ ఆగ్రహం




కాంగ్రెస్ నేతలు, ఇంఛార్జి మంత్రులపై సీఎం రేవంత్ గట్టిగా సీరియస్ అయినట్లు తెలుస్తోంది. జూమ్ మీటింగ్ నిర్వహించిన ఆయన.. చాలా మంది ఇంఛార్జి మంత్రులు.. ప్రజల దగ్గరకు వెళ్లట్లేదనీ.. ఎంతసేపూ గాంధీ భవన్ లోనే కూర్చుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఓవైపు తెలంగాణలో ఓటర్లకు సంబంధించి సర్ ప్రక్రియ జరుగుతూ, ప్రజలు అనేక సందేహాలతో ఉంటే.. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, ఇంఛార్జులు.. ఆ సమస్యల్ని పట్టించుకోకుండా.. గాంధీ భవన్‌లో ఉండిపోతున్నారని రేవంత్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టు 3 వరకూ.. మిగతా 12 లో..



### ఖమ్మంలో సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ

#### నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

మొట్టమొదటి ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి సిద్ధమైంది. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం గుబ్బగుర్తి రెవెన్యూ పరిధిలోని అంజనాపురం గ్రామపంచాయతీలో మిగతా 12 లో..

### జమ్ముకశ్మీర్‌లో వరద బీభత్సం

పలుచోట్ల విరిగిపడ్డ కొండచరియలు

17 మంది మృతి, పలువురు గల్లంతు

జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరిలో ఆదివారం కురిసిన భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో కనీసం 17 మంది ప్రాణాలు కోల్పోగా, మిగతా 2 లో..



# లైంగిక వేధింపుల కలకలం..

### ట్రైనీ మహిళా ఐపీఎస్ పై వేధింపులు

### తోటి ట్రైనీ ఐపీఎస్ అసభ్యకర పోస్టులు

### అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిణిపై మరో ట్రైనీ ఐపీఎస్ అధికారి వేధింపులకు దిగినట్లుగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. అకాడమీలో శిక్షణ పొందుతున్న ఒక ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిణికి, తోటి ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి కొంతకాలంగా అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఉదయ్‌కృష్ణారెడ్డి ప్రవర్తనతో తీవ్ర ఇబ్బందికి గురైన సదరు మహిళా అధికారిణి చివరకు చట్టపరమైన చర్యల కోసం పోలీసులను ఆశ్రయించారు. తన ప్రైవేట్ వీడియోలను తీసి భర్తకు మిగతా 12 లో..

### మరోసారి 3 నెలల రేషన్ ఒకేసారి

ఆగస్టు 1 నుంచి 31 వరకు పంపిణీ

ఎల్‌నినో ప్రభావంతో కేంద్రం నిర్ణయం

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మరోసారి 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబరు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించనున్నారు. ఈ మేరకు కేంద్రం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయటంతో ఆగస్టు 1 నుంచి మూడు నెలల బియ్యం పంపిణీకి పౌర సరఫరాల శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సాధారణంగా ప్రతి మిగతా 2 లో..

### నేడు క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

- క్యూర్ పరిధిలో లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లు
- తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు
- పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు
- నివాస ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్ల నిర్మాణం
- గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్‌లోని పేదల సొంతింటి కలను నిజం చేయబోతున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు 'క్యూర్' పరిధిలో లక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం శ్రీకారం చుట్టబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతలు, బ్రోచర్‌ను సోమవారం విడుదల చేయనున్నట్లుగా వెల్లడించారు. నగరంలో తొలివిడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున మిగతా 12 లో..

# అత్యంత ప్రమాదకర స్థాయికి ఉద్రిక్తతలు



- ఇరాన్‌పై అమెరికా బాంబుల వర్షం!
- కువైట్, జోర్డాన్ పై డ్రోన్, మిస్సైల్ దాడి
- అమెరికా, ట్రంప్‌పై విరుచుకుపడ్డ ఇరాన్
- ట్రంప్ సైతాన్.. ఒప్పందం రద్దు చేస్తున్నాం
- ఇరాన్ సుప్రీం అయాతొల్లా మొజ్తబా ఖమేనీ
- ట్రంప్ సంతకానికి విలువే లేదని వెల్లడి
- ఒప్పందంపై టెహ్రాన్ ను పట్టించుకోం
- ఇరాన్ ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు



తమ సైనికుల మరణానికి ప్రతీకారంగా అమెరికా సైన్యం ఇరాన్‌పై కొత్త సిరీస్ వైమానిక దాడులను ప్రారంభించింది. దీనితో ఇరాన్‌పై అమెరికా వరుసగా 8వ రాత్రి కూడా భారీ బాంబింగ్ దాడులను విజయవంతంగా ముగించింది.జోర్డాన్ దాడికి కారణమైన ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ దళాలను, అలాగే ఇరాన్ తీరప్రాంత నిఘా వ్యవస్థలను, వైమానిక రక్షణ కేంద్రాలను, క్షిపణి మరియు డ్రోన్ నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేసినట్లు యుఎస్ సెంట్రల్ కమాండ్ (తెలిపింది. హోర్ముజ్ జలసంధి ద్వారా మిగతా 2 లో..

# సంపాదకీయం

## గేమ్‌ప్లాన్ వర్కవుట్ అయ్యేనా!?

మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతుకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉంటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.

### అఖిలపక్ష సమావేశం నుంచి

## విపక్షాల వాకౌట్

మొదటిపేజీ తరువాయి..

చేశాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీసుకున్న నిర్ణయాలకు నిరసనగా ఈ చర్య చేపట్టినట్లు ప్రతిపక్ష నేతలు తెలిపారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆదివారం అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. పార్లమెంట్ ఎంత బాగా పనిచేస్తే దేశానికి అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఉభయ సభల్లో ప్రతిపక్షాల అభిప్రాయాలను వింటామని రిజిజు స్పష్టం చేశారు. అదే సమయంలో వారు కూడా తమ వైపు వాదనలను వింటారని ఆశిస్తున్నామని కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు.



అదే సమయంలో తిరుగుబాటు చేసిన 20 మంది టీఎంసీ ఎంపీలకు లోక్‌సభలో ప్రత్యేక సీట్లు కేటాయించడం, అలాగే శివసేన (యూబీటీ)కు చెందిన ఆరుగురు ఎంపీలను ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేనలో విలీనం చేయడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. అఖిలపక్ష సమావేశం ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. అయితే కొద్దిసేపటి నిరసన అనంతరం ప్రతిపక్ష సభ్యులు తిరిగి సమావేశ మందిరానికి వెళ్లి చర్చల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకే తాము వాకౌట్ చేశామని తెలిపారు. సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ, గుర్తింపు పొందని ఎన్‌సీపీఐ (నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా) పేరిట తిరుగుబాటు టీఎంసీ ఎంపీలను అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించడం "న్యాయానికి విరుద్ధమైన చర్య" అని విమర్శించారు. శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ కూడా ఈ నిరసనకు మద్దతు తెలిపారు. తిరుగుబాటు ఎంపీలకు ఇచ్చిన గుర్తింపుకు చట్టపరమైన ఆధారం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు ఎన్‌డీ గుప్తా మాట్లాడుతూ, తమ పార్టీ విషయంలోనూ ఇలాంటి పరిస్థితి ఎదురైందన్నారు. రాజ్యసభలో తమ ఏడుగురు సభ్యులు పార్టీని వీడినా, ఆ అంశంపై పిటిషన్ ఇంకా పెండింగ్‌లో ఉన్నప్పటికీ వారికి ప్రత్యేక సీట్లు కేటాయించారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయడమేనని, ప్రజాస్వామ్య హత్యతో సమానమని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ఆమోదం పొందేనా?

మొదటిపేజీ తరువాయి..

తమ వైఖరిని స్పష్టం చేశాయి. దీంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి.

ఎప్పుడైనా సరే.. రాజకీయ పార్టీ అన్నాక.. వ్యూహం ఉండి తీరాలి. నిరంతరం ప్రత్యర్థిని ఎదుర్కొనేలా వ్యూహాలు రచిస్తూనే ఉండాలి. అలా చేస్తోంది కాబట్టే.. బీజేపీ.. దేశవ్యాప్తంగా విస్తరించింది. కానీ.. ఇండీ కూటమి పార్టీలూ, ముఖ్యంగా కాంగ్రెస్.. ఇలాంటి వ్యూహాలు రచించడంలో ఫెయిలవుతోంది. గత పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో డీలిమిటేషన్ బిల్లు వీగిపోయేలా చెయ్యడంలో సక్సెస్ సాధించిన కాంగ్రెస్.. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు మొదలయ్యేసరికి.. వ్యూహం లేక ఇబ్బంది పడతోంది. అప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన షాకుతో



అలర్టైన బీజేపీ.. ఇప్పుడు భారీ వ్యూహంతో సమావేశాలకు సిద్ధమైంది. ఈసారి ఎలాగైనా డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపజేసుకునేలా స్కెచ్ వేసింది. ఈ సెషన్ ఆగస్టు 13 వరకు కొనసాగనుంది. ఈ కాలంలో 19 సిట్టింగ్స్ జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ సమావేశాల్లో 8 కీలక బిల్లులను ప్రవేశపెట్టి చర్చించి ఆమోదించాలని యోచిస్తోంది. వందేమాతరం రక్షణ బిల్లు, ఆదాయపు పన్ను సవరణ, సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య పెంపు వంటివి ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి.పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటన ప్రకారం, జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ ముఖ్యమైన చర్చలు, బిల్లుల ప్రవేశం జరగనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే లెజిస్లేటివ్ అజెండాను విడుదల చేసింది. దీనిలో 5 కొత్త బిల్లులు, 2 ఇంతకు ముందు ప్రవేశపెట్టిన బిల్లులు ఉన్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ సెషన్‌ను ఉపయోగించుకొని ముఖ్య సంస్కరణలను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది. బడ్జెట్ సెషన్‌లో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులు ఓటమి చెందడంతో, రాజకీయ సమీకరణాలను మార్చి.. ఇప్పుడు మళ్లీ ప్రయత్నం చేసేందుకు రెడీ అవుతోంది. హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. అటు పార్లమెంట్ ఎంత బాగా పనిచేస్తే దేశానికి అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని అఖిలపక్ష భేటీలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఉభయ సభల్లో విపక్షాల అభిప్రాయాలను వింటామని స్పష్టం చేశారు. విపక్షాలు కూడా తమ వాదనలను వింటారని ఆశిస్తున్నామని కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల చర్చల తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎనిమిది బిల్లుల జాబితా మాత్రమే ఉందని తెలిపారు. అదనంగా మరే బిల్లును ప్రవేశపెట్టాల్సి వచ్చినా ముందుగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో చర్చించి, ప్రతిపక్షాలకు సమాచారం ఇచ్చిన తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. జీరో అవర్, ప్రత్యేక ప్రస్తావనలు వంటి అంశాలు సాధారణ పార్లమెంటరీ ప్రక్రియలో భాగమేనని, ప్రతి సభ్యుడికి వాటిపై మాట్లాడే హక్కు ఉంటుందని చెప్పారు. బడ్జెట్ సెషన్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ రాకపోవడంతో ఆగిపోయిన ఈ బిల్లులు ఈసారి మళ్లీ వస్తాయని భావిస్తున్నారు. లోక్‌సభ సీట్లు పెంచి, 2011 సెన్సస్ ఆధారంగా డీలిమిటేషన్ చేసి మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేయడం వీటి లక్ష్యం. ఎన్‌డీఏకి ఇప్పుడు టీఎంసీ రెబల్స్, శివసేన ఎంపీలు, ఆప్ ఎంపీలు, వైసీపీ ఎంపీలు, ఎన్సీపీ ఎంపీల మద్దతుతో సంఖ్యలు మెరుగవుతున్నాయి. దక్షిణ రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించి బిల్లును సవరించి తీసుకురావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇండియా బ్లాక్.. నీట్ పేపర్ లీక్, అయోధ్య రామ మందిర విరాళాల వివాదం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాలపై ప్రభుత్వాన్ని నిలదియ్యాలని యోచిస్తోంది. అఖిల పక్షాల సమావేశానికి టీఎంసీ రెబల్స్‌ను ఆహ్వానించడంపై విపక్షాలు వాకౌట్ చేశాయి. రాజకీయ సమీకరణాల్లో మార్పులైన టీఎంసీ, శివసేన విభజనలు.. విపక్ష బలాన్ని తగ్గించాయి. ఈ విషయంలో ఇండీ కూటమి వ్యూహాలు రచించలేకపోయిందని న్యూస్18 హిందీ రిపోర్ట్ చేసింది.

ప్రభుత్వం మరోవైపు 'వికసిత్ భారత్' లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక, న్యాయ, విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టింది. ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లులు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని అంటున్నారు. ఈ సమావేశాలు ఎన్‌డీఏకి సవాలు, అవకాశం రెండూ ఇస్తున్నాయి. బడ్జెట్ సెషన్‌లో ఓటమి తర్వాత సంఖ్యలు మెరుగుపడ్డాయి. దక్షిణ రాష్ట్రాలు, ప్రాంతీయ పార్టీల మద్దతు కోసం చర్చలు జరుగుతున్నాయి. విపక్షం ఐక్యతను కాపాడుకోవడం కష్టమవుతోంది. ప్రధాని మోదీ ఈ సెషన్‌లో ఆశ్చర్యకరమైన ప్రకటనలు చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.

జాతీయ సమస్యలు, అభివృద్ధి, ఏకత్వం వంటి అంశాలపై దృష్టి పెట్టే ఛాన్స్ ఉంది. ఈ వర్షాకాల సమావేశాలు భారత రాజకీయాల్లో కీలక మైలురాయి. వందేమాతరం బిల్లు జాతీయ భావనను బలపరుస్తుంది. ఆర్థిక, న్యాయ సంస్కరణలు దేశ అభివృద్ధికి తోడ్పడతాయి. డీలిమిటేషన్ బిల్లు రాజకీయ సమీకరణాలను మార్చవచ్చు. విపక్షం బలమైన వ్యతిరేకత చూపిస్తే సెషన్ సంచలనాత్మకంగా మారవచ్చు. ప్రజలు ఈ చర్చలను ఆసక్తిగా గమనిస్తున్నారు. దేశ అభివృద్ధి, సంస్కరణలు, ఏకత్వం వంటి అంశాలు ఈ సమావేశాల ద్వారా ముందుకు వస్తాయని ఆశిస్తున్నారు. అన్ని పక్షాలు దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాత్మక చర్చలు జరిపితే మంచి ఫలితాలు వస్తాయి.

# అత్యంత ప్రమాదకర స్థాయికి ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ నౌకాయానం, ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలను అడ్డుకునే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా ఈ ఆపరేషన్ చేపట్టింది. మరోవైపు, తమ భూభాగంపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ సైన్యం కూడా విరుచుకుపడింది. కువైట్‌లోని రెండు ప్రధాన అమెరికా సైనిక స్థావరాలపై భారీ ఎత్తున 'కామికేజ్ డ్రోన్' దాడులు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. క్యాంప్ ఉద్దైరీలోని మందుగుండు సామగ్రి డిపోను, అలీ అల్ సలేం ఎయిర్ బేస్‌లోని నిఘా, పేట్రియాట్ రాడార్ వ్యవస్థలను ఇరాన్ టార్గెట్ చేసింది. అమెరికాకు చెందిన అత్యంత కీలకమైన సైనిక స్థావరాలు, మౌలిక సదుపాయాలు మరియు వేలాది మంది సైనికులు జోర్డాన్, కువైట్ దేశాలలోనే ఉన్నారు. ఈ తాజా అమెరికా-ఇరాన్ యుద్ధంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ కావాలనే ఈ పొరుగు దేశాలపై దాడులు చేస్తోంది. అమెరికా దళాలపై నేరుగా ప్రతీకారం తీర్చుకోవడానికి, అమెరికా రవాణా (లాజిస్టిక్స్) వ్యవస్థను దెబ్బతీయడానికి మరియు వాషింగ్టన్‌కు సహకరిస్తున్న ప్రాంతీయ దేశాలను శిక్షించడానికి ఇరాన్ ఈ వ్యూహాన్ని అమలు చేస్తోంది. జోర్డాన్: అమెరికాకు చెందిన అల్-అజ్రాక్ ఎయిర్ బేస్ వంటి కీలక ఆస్తులను దెబ్బతీసేందుకు ఇరాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇటీవల జోర్డాన్‌లో జరిగిన డ్రోన్ దాడిలోనే ఇద్దరు అమెరికా సైనికులు మరణించగా, పలువురు గాయపడ్డారు. అమెరికా సైనిక కార్యకలాపాలను అడ్డుకునేందుకు జోర్డాన్‌లోని కీలక ఇంధన నిల్వ కేంద్రాలు, సైనిక కమ్యూనికేషన్ హబ్‌లపై ఇరాన్ దళాలు దాడులు చేశాయి. అమెరికాకు చెందిన అత్యంత కీలక వ్యూహాత్మక కేంద్రాలు కువైట్‌లోనే ఉన్నాయి. ఇక్కడి క్యాంప్ ఉద్దైరీలోని మందుగుండు డిపో, మినా అబ్దుల్లాలోని లాజిస్టిక్స్ సెంటర్ మరియు అలీ అల్ సలేం ఎయిర్ బేస్‌లపై ఐఆర్‌జీసీ భారీగా కామికేజ్ డ్రోన్లు, క్రూయిజ్ మిస్సైళ్లతో దాడులు చేసింది. కేవలం సైనిక స్థావరాలనే కాకుండా, కువైట్‌కు చెందిన విద్యుత్, నీటి శుద్ధి ప్లాంట్‌తో పాటు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన చమురు కేంద్రాన్ని కూడా ఇరాన్ దెబ్బతీసింది. దీనివల్ల అక్కడి పౌర మౌలిక సదుపాయాలు పూర్తిగా స్తంభించిపోయాయి. అమెరికా సెంట్రల్ కమాండ్ వరుసగా 8వ రాత్రి కూడా ఇరాన్ లోపల ఉన్న ఫోర్డో, నతాంజ్ వంటి అణు విద్యుత్ కేంద్రాలు, కమాండ్ సెంటర్లు, తీరప్రాంత నిఘా కేంద్రాలపై భారీ బాంబింగ్ దాడులను పూర్తి చేసింది. అమెరికా దాడులకు ప్రతిస్పందనగా, వాటికి ఆశ్రయం ఇస్తున్న కువైట్, జోర్డాన్ వంటి దేశాలను లక్ష్యంగా చేసుకోవడమే ఇరాన్ తన ప్రధాన వ్యూహంగా మార్చుకుంది. మరోవైపు ఈ క్రమంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా మొజ్తబా ఖమేనీ అమెరికా, ట్రంప్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాను పెద్ద దెయ్యంగా అభివర్ణించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన సంతకానికి అసలు విలువే లేదని స్పష్టం చేశారు. అంతేకాదు, టెహ్రాన్‌పై అమెరికా సైనిక దాడులను ఇలాగే కొనసాగిస్తే సహించేదిలేదన్నారు. తమ దగ్గర అమెరికాకు బుద్ధి చెప్పడానికి మరచిపోలేని పాఠాలు సిద్ధంగా ఉన్నాయని తీవ్రంగా హెచ్చరించారు. ఇరాన్ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఖమేనీ, ఒప్పందాలను పదే పదే ఉల్లంఘిస్తోన్న అమెరికా తీరును ఎండగట్టారు. ఈ ఉల్లంఘనలు అమెరికా మోసపూరిత వైఖరిని మరోసారి ప్రపంచానికి చూపించినట్లు చెప్పారు. రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అమెరికా పదే పదే ఉల్లంఘించడంపై ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బలవంతపు వసూళ్లు, సర్వాధికార ధోరణి, క్రూరత్వం అనేవి అమెరికా సిద్ధాంతంలో విడదీయరాని భాగాలుగా ఖమేనీ చెప్పుకొచ్చారు. అమెరికా ఈ వివాదాన్ని మరింత తీవ్రం చేయాలని చూస్తే దానికి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఖమేనీ హెచ్చరించారు. 'అమెరికా ఈ ఘర్షణను మరింత పెంచి అవమానాన్ని, భారీ నష్టాన్ని చవిచూడాలని అనుకుంటోంది' అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అమెరికా దాడుల్లో ఎక్కువగా నష్టపోయిన దక్షిణ ప్రాంతాల ప్రజల ధైర్యాన్ని, తమ సైనికుల శౌర్యాన్ని ఖమేనీ ఈ సందర్భంగా కొనియాడారు. ఇరాన్ దృఢ సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. అమెరికాను ఎదుర్కొనేందుకు అందరూ ఐక్యంగా ఉండాలని, దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని ఖమేనీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలంతా దేశ రక్షణ సంస్థలకు మద్దతుగా నిలవాలన్నారు. దేశ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ అవగాహన ఒప్పందానికి టెహ్రాన్ కట్టుబడి ఉండకపోవడాన్ని తాను ఏమాత్రం పట్టించుకోనని అన్నారు. అయితే ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా నిలువరించాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఓ వార్త సంస్థకు ఇచ్చిన టెలిఫోన్ ఇంటర్వ్యూలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎంఓయూ



నుంచి వైదొలగుతున్నట్లు ఇరాన్ చేసిన ప్రకటనపై మీరేమంటారు అని ప్రశ్నించగా అలాంటి చర్యల గురించి ఏ మాత్రం పట్టింపు లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ దేశ పౌరులకు ప్రయాణ హెచ్చరికను అమెరికా విదేశాంగ శాఖ జారీ చేసింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో భద్రతా అత్యంత సంక్లిష్టంగా మారిందని, ఏ క్షణంలోనైనా ఉద్రిక్తతలు ఊహించని విధంగా మరింత పెరిగే అవకాశం ఉందని వైట్ హౌస్ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లు, ప్రత్యేకించి పశ్చిమాసియా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు లేదా పర్యటనల్లో ఉన్నవారు అత్యంత ఉండాలని సూచించింది.పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ముప్పు పొంచి ఉందని అమెరికా పేర్కొంది. పౌరులు నిరంతరం స్థానిక వార్తలను ఫాలో అవ్వాలని, ఆయా దేశాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు జారీ చేసే తదుపరి భద్రతా సూచనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించింది. ఇరు దేశాల సైనిక చర్యల వల్ల ఆయా ప్రాంతాల్లో విమాన సర్వీసులు పెద్ద ఎత్తున రద్దయ్యే సూచనలు ఉన్నాయని, వైమానిక భద్రత దృష్ట్యా ఎయిర్‌స్పేస్‌లను తాత్కాలికంగా మూసివేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. గతంలో పశ్చిమాసియా అవతలి ప్రాంతాలలోనూ అమెరికా దౌత్య కార్యాలయాలపై దాడులు జరిగిన ఉదంతాలను ఈ సందర్భంగా విదేశాంగ శాఖ గుర్తు చేసింది. ఇరాన్ మద్దతు ఉన్న వివిధ ఉగ్రవాద సంస్థలు లేదా మిలిటెంట్ గ్రూపులు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా అమెరికన్లను టార్గెట్ చేసే ప్రమాదం ఉందని పౌరులను అలర్ట్ చేసింది.

## సీటీఓ ఆఫ్ కంప్యూట్

మొదటిపేజీ తరువాయి..

ప్రమోట్ చేసినట్లు సంస్థ ప్రకటించింది. ఈ సందర్భంగా ఉదయ్ లింక్డ్ఇన్‌లో స్పందిస్తూ.. "ఓపెన్‌ఏఐలో గడిపిన మొదటి 12 నెలలు నాకు ఎంతో సంతృప్తినిచ్చాయి. జీపీటీ-5.6 వంటి అత్యాధునిక ఫ్రంటియర్ మోడళ్లను ట్రైన్ చేయడానికి అవసరమైన కంప్యూట్, నెట్‌వర్క్, స్టోరేజ్, మెషిన్ లెర్నింగ్ ( సిస్టమ్స్‌ను మా టీమ్ ఎంతో వేగంగా, విశ్వసనీయంగా అభివృద్ధి చేసింది. టెక్నాలజీ ప్రపంచంలో సరిహద్దులను బద్దలు కొడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద కంప్యూట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఉదయ్ రుద్దరాజు కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం టెక్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. భారతదేశంలో చాలామంది అమెరికాలో టాప్ పొజిషన్లకు వెళ్లాలంటే ఐఐటీలేదా ఎన్ఐటీ బ్యాక్‌గ్రౌండ్ ఉండాలని భావిస్తారు. కానీ, ఉదయ్ హైదరాబాద్‌లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్‌లో బీఈ (బ్యాచలర్స్) పూర్తి చేశారు. కాలేజీలో చదువుతున్నప్పుడే అమెజాన్ వెబ్ సర్వీసెస్‌లో ఇంటర్న్‌షిప్ సాధించిన ఆయన, ఆపై ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి యూనివర్సిటీ ఆఫ్ మిన్నెసోటా ట్విన్ సిటీస్ నుండి మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. ఆ తర్వాత ఇబే ), రాబిన్‌హుడ్ వంటి దిగ్గజ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఓపెన్‌ఏఐలోకి రాకముందు ఉదయ్.. ప్రపంచ కుబేరుడు ఇలాన్ మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ 'ఎక్స్‌ఏఐ' లో 'హెడ్ ఆఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్'గా పనిచేశారు. మస్క్ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన, 2.5 లక్షలకు పైగా జీపీయూలతో కూడిన 'కొలోసస్' సూపర్ కంప్యూటర్ నిర్మాణంలో మరియు 'గ్రోక్ 3' ఏఐ మోడల్‌ను విజయవంతంగా ట్రైన్ చేయడంలో ఉదయ్ కీలక పాత్ర పోషించారు. గత ఏడాది జులై 2025లో ఆయన ఎక్స్‌ఏఐను వీడి ఓపెన్‌ఏఐలో చేరడం అప్పట్లో టెక్ వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఎక్స్‌ఏఐకు గుడ్ బై చెప్పే సమయంలో ఇలాన్ మస్క్‌పై ప్రశంసలు కురిపిస్తూ.. "ఇలాన్ మస్క్ నేరుగా రిపోర్ట్ చేస్తూ, ఆయన నుండి విషయాలు నేర్చుకోవడం నా కెరీర్‌లోనే అత్యుత్తమ భాగం. కొలోసస్ నిర్మాణంలో భాగమవ్వడం నా అదృష్టం" అని ఉదయ్ రుద్దరాజు ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఓపెన్‌ఏఐ తన గ్లోబల్ ఏఐ సామర్థ్యాలను, డాటా సెంటర్లను భారీగా విస్తరిస్తున్న తరుణంలో, ఆ కంప్యూటింగ్ పగ్గాలను ఒక తెలుగు విద్యార్థి అందుకోవడం దేశానికే గర్వకారణం.

## ప్రత్యేక అధికారుల నియామకం

మొదటిపేజీ తరువాయి..

డాక్టర్ యోగితా రాణా, ఐఏఎస్, నల్గొండ -- హరిచందన దాసరి, ఐఏఎస్, ఆదిలాబాద్ -- ఇలంబరితి కె., ఐఏఎస్, వరంగల్ -- శ్రీదేవసేన, ఐఏఎస్, మహబూబ్‌నగర్ -- వి.పి. గౌతమ్, ఐఏఎస్, ఖమ్మం -- అనుదీప్ దురిశెట్టి, ఐఏఎస్ ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

## మరోసారి 3 నెలల రేషన్ ఒకేసారి

మొదటిపేజీ తరువాయి..

నెల మొదటి 15 రోజులు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్ ఒకేసారి ఇవ్వనుండటంతో ఆగస్టులో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యం అందించాల్సి ఉంది. ప్రతి రేషన్ కార్డుదారు మూడుసార్లు వేలి ముద్రలు వేయాల్సి ఉంటుంది. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు రెండు, మూడుసార్లలో సరిపడా బియ్యాన్ని రవాణా చేస్తారు. చిన్న దుకాణాలకైతే ఒకేసారి, పెద్ద దుకాణాలకు రెండు, మూడుసార్లు నిల్వకు అనుగుణంగా రవాణా చేస్తారు. గత ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్‌నూ ఇలాగే ఒకే నెలలో పంపిణీ చేశారు.

## జమ్ముకశ్మీర్‌లో వరద బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

మరికొందరు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. రహదారులు దెబ్బతినడం, వాగులు ఉప్పొంగడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నప్పటికీ, పలు ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. మరోవైపు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తన ఢిల్లీ పర్యటనను మధ్యలోనే ముగించుకుని జమ్ముకు తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పూంచ్ జిల్లాలోని సురన్‌కోట్ తహసీల్ అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. లోయర్ ముర్రా గ్రామంలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి ఓ ఇంటిపై పడింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న ఎనిమిది మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రెస్క్యూ సిబ్బంది ఐదుగురి మృతదేహాలను వెలికితీశాయి. వీరిలో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. అదే తహసీల్‌లోని సంగ్లా గ్రామంలో ఆకస్మిక వరదల ధాటికి మరో ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గల్లంతయ్యారు. సంగ్లా గ్రామంలో ఆకస్మిక వరదల ధాటికి మరో ఇల్లు పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు గల్లంతయ్యారు. వర్షాలు పడుతున్నప్పటికీ స్థానిక పరిపాలన, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు, ఇతర ప్రభుత్వ శాఖలు కలిసి సహాయక చర్యలను ముమ్మరం చేశాయి. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతుండగా, ప్రమాదకర ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గాయపడిన వారికి వైద్యసేవలు అందిస్తున్నారు. రాజౌరి జిల్లాలోనూ రాత్రంతా కురిసిన వర్షాలకు నదులు, వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు చేరడంతో వందలాది కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలాల్సి వచ్చింది. రాజౌరి పట్టణంలో నది ప్రవాహంలో ఓ మహిళ మృతదేహం లభించింది. వాహనాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోవడం, మరికొన్ని నీటిలో మునిగిపోవడంతో రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాల్లో ఇళ్లు, దుకాణాలు, వ్యవసాయ భూములు, రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

## సారగమ్మ, పండగ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట

### ఖానాపూర్ (తిమ్మాపూర్) గ్రామాభివృద్ధి కమిటీ తీర్మానం



**ఖానాపూర్ జూలై 19 (ప్రజా జ్యోతి) :** గ్రామాలను సంరక్షించే పొలిమేర దేవతలైన ఎల్లమ్మ ముత్యాల,నల్ల, బద్ది పోచమ్మ, సారాలమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లను కొలిచి బోనాలు నైవేద్యంగా పెట్టే ఆషాడ మాసం కాగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ తిమ్మాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం ఆదివారం ముత్యాల పోచమ్మ ఆలయంలో జరిగింది ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులతో పాటు పట్టణంలో గల వివిధ పార్టీల నాయకులు కుల పెద్దలు పాల్గొని సార్గమ్మ అమ్మవారి పండుగతో పాటు పట్టణ నడిబొడ్డులో అమ్మవారి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బిసి రాజన్న కార్యదర్శి ద్యావతి రాజేశ్వర్లతో పాటు మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్లు రాజు రా సత్యం నిమ్మల రమేష్ గొర్రె తిరుమల గంగాధర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మాజీ సర్పంచులు ఆకుల శ్రీనివాస్ బక్క శెట్టి లక్ష్మణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ అల్లాడి వెంకటేశ్వర్లు కొండాడి గంగారావు కొత్తపల్లి సురేష్ కడ కుంట్ల నర్సింలు మధిరే సత్యనారాయణ కొక్కుల ప్రదీప్ ఇస్త్రారు రాములు బాబన్న నాగేందర్ రావు శెట్టి శ్యాంసుందర్రావు పరాంకుశం శ్రీనివాస్ భీమన్న సీతారాం నాయక్ అడ్డగట్ల రాజన్న బత్తుల నారాయణ నరసయ్య హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ నరసయ్య సీనియర్ పాత్రికేయులు సిరిపురం నాగరాజు మంత్రరాజ్యం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**సారంగాపూర్, జులై 19, ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండలంలో బోనాల పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, తలపై బోనాలు ఎత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ భక్తులు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు అధిక దిగుబడి రావాలి

**– రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**





**మంచిర్యాల, 19, జులై (ప్రజాజ్యోతి) :** ఆషాడమాస బోనాల సందర్భంగా ఈరోజు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ముల్కల్లలో గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గంగా దేవి ఉత్సవాల్లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గ పాల్గొని బోనం ఎత్తడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు అధిక దిగుబడి రావాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాల్లో బిజెపి పార్టీ నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి పటేల్‌కు తాండూర్‌లో ఘన స్వాగతం



**తాండూర్ జూలై 19 ప్రజాజ్యోతి :** కాగజ్‌నగర్‌లో జరుగుతున్న కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో వారు తాండూర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని బోయపల్లిలో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం ను తాండూర్ ఐబీ లో కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి పటేల్‌ను మండల మున్నూరు కాపు స్థానిక నాయకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి రమేష్, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, మాసాడి శ్రీరాములు, మాసాడి తిరుపతి, కొత్తపల్లి సర్పంచ్ ఆకుల వేంకటేశం, తాండూర్ ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నవీన్, పడల రవి, చీర్ల రాజేశం, ఇందురీ సత్యం, కటకం తిరుపతి, శ్రీనివాస్, పులగం వెంకటేష్, ఇందురీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ప్రాంత అభివృద్ధికి అలజడులు విమర్శలు కాదు పార్టీలకతీతంగా కలిసి పని చేసుకోవడం

**– ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీలు వస్తాయి పోతాయి – సధర్మాట్ బ్యారేజ్ పక్కకు తరలిన చోద్యం**
**– లోకల్ నాయకులకు చిత్తశుద్ధి లేకుంటే చివరికి మిగిలేది పాత తాలూకాకు శున్యమే**






**ఖానాపూర్ జూలై 19 (ప్రజాజ్యోతి) :** పార్టీలు ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు వస్తారు పోతారు కానీ స్థానిక నాయకులంతా ఒకటి కానన్ని రోజులు అభివృద్ధి జరగదని అద్దం పట్టేలా చూపించేదే అప్పటి ఉమ్మడి అదిలాబాద్ ఇప్పటి నిర్మల్ జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గం వ్యక్తిగత విమర్శలు పార్టీలో కొమ్ములాటలు తలోపార్టీతో అలజడులు తమ తమ సామాజిక వర్గాల పోరు మన ప్రాంతాల అభివృద్ధికి నిరోధకం. దశాబ్దాలు మారిన రకరకాల పార్టీల ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు వచ్చినఒక్క ఖానాపూర్ పాత తాలూకా అభివృద్ధి మాత్రం శూన్యం ఎవరు అధికారంలో ఉన్న స్వలాభం కోసం పార్టీలు మారడం పంతాలు ఏర్పరచుకొని అలజడులు అల్లర్లు సృష్టించడం ఆవేశాలతో ఈ ప్రాంత అభివృద్ధిని పక్కన నెడుతున్నారన్న విమర్శ పాత తాలూకా ప్రజల్లో నెల కొని ఉంది. ఈ పాత తాలూకా ఖానాపూర్ లో ఇప్పటివరకు శిథిలమైన తాసిల్దార్ భవనాన్ని నిర్మించలేకపోయారు ప్రభుత్వ హాస్టళ్లకు ఆశ్రమ పాఠశాలకు సొంత స్థలం చూపక అద్దె కొంపలోనే కొనసాగిస్తున్నారు మహిళా కళాశాల అటునుంచి కనీసం డిగ్రీ కళాశాల ఇప్పటివరకు దిక్కులేదు ఇప్పటికీ శిథిలమైన పాఠశాలలు ఖానాపూర్ పట్టణ కేంద్రంతో పాటు ఖానాపూర్ కడం, పెంబి, దస్తురాబాద్, మండలాలలోని ఆయా గ్రామాల్లో ఉన్న వాటి గురించి అడిగే స్థానిక నాయకత్వం కొరవడిందని విమర్శిస్తున్నారు ఖానాపూర్ కడెం మండలంతొపాటు పాత తాలూకాలోని మరికొన్ని గ్రామాల పంట భూములకు నిరంధించి భూములకు రెండు పంటలు సస్యశ్యామలం చేసిన చేసే 1వంద 30 సంవత్సరాల క్రితం నైజాం ప్రభుత్వంలో నిర్మించిన ఏకైక పంట కాలువ సదరమార్ట్ బ్యారేజీ ఇక్కడ నిర్మించకుండా పక్క నియోజకవర్గానికి తన్నుకు కపోయినా కల్లప్పగించి చూశారు తప్ప ఇక్కడ నిర్మించాలన్న పట్టు పట్టిన సందర్భం లేదని పలువురు ప్రముఖులు బాహటంగా విమర్శించాల్సి ఉన్నకొందరు స్వార్థ రాజకీయాలకే జై కొడుతున్న సందర్భంలో మౌనం వహించారు ఎంతసేపు గెలిచిన ప్రజాప్రతినిధులు నా వాడా,నీ వాడ నాకేమిచ్చిండు మీకేమిచ్చిండు స్వార్థ కాంట్రాక్టు రాజకీయాలు డబ్బుల సంపాదనే తప్ప ఖానాపూర్ పై కనికరం చూపే వాళ్ళు లేరని ప్రజలు విమర్శిస్తున్నారు పట్టణంలో రోడ్డు విస్తరణ పూర్తికాక రోజు రోజుకు వెక్కిరిస్తూ ప్రమాదాలు జరుగుతున్న పనులు ప్రారంభించాలన్న ఊసు లేదు ఎంతసేపు ఆ పార్టీ చేయలేదు ఈ పార్టీ చేయలేదు అని ఖానాపూర్లో ధర్నాలు రాస్తారోకాలు నిరసనలు తప్ప ఖచ్చితమైన పని సాధించేందుకు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులను నాయకత్వం వహిస్తున్న పార్లమెంట్ తొ పాటు అసెంబ్లీ ప్రజా ప్రతినిధులను గాని కలిసి సమస్య వివరించి వినకుంటే నిలదీసిన సంఘటనలు లేవు తమ పార్టీల పబ్బం గడుపుకోవడానికి పాకులాడుతు దేనికి పనికిరాని కార్యక్రమాలు చేస్తున్నారని బహాటంగా ప్రజలు విమర్శిస్తున్న వాటిని పక్కన దోచి తిరిగి అదే( పంతా) బాటలో స్థానిక నాయకత్వాలు నడవడం విచారకరం. ప్రతిపక్ష విపక్షాలతో పాటు ఉద్యమ పార్టీలు సైతం తమ ఉనికి కోసం తప్ప శాశ్వత అభివృద్ధి పనుల పరిష్కార దిశగా పయనించడం లేదని విమర్శలు ఉన్నాయి ప్రభుత్వాలు ఎన్ని మారిన ఖానాపూర్ పాత తాలూకాలో తీరు మాత్రం మారలేదు శాశ్వతంగా ఒక బాధనకుర్తి బ్రిడ్జి నిర్మాణం( పూర్తి) తప్ప ఇప్పటికీ శాశ్వతంగా అభివృద్ధి చేసిందేమీ లేదని స్థానికులు విమర్శిస్తున్నారు ఆది నుంచి ఈ పాత తాలూకా నాయకత్వం సరిగా లేకపోవడంతో పాటు స్వార్థ చింతనతో వాళ్లు సంపాదించుకున్నారు. తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోలేదు దీనికి తోడు రిజర్వేషన్ అనేక దశాబ్దాలుగా ఉండడం ఈ ప్రాంత వాసుల దురదృష్టానికి దర్పణం.స్థానిక నాయకులు ఏ పార్టీలో ఉన్న అభివృద్ధి కలిగేందుకు కలిసికట్టుగా ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లుగా ఈ ఖానాపూర్లో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అవసరాన్ని గుర్తించకపోవడం వల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు అధికార పక్షంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న విపక్షంలో ఉన్న ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపి,నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంతటి వాడైనా అడిగే ప్రాథమిక హక్కును పక్కన పెట్టి పంథాలకు పట్టింపులకు పరువులకు వ్యక్తిగత గుర్తింపు ల కోసం పాకులాడడం బాధాకరం దీనివల్ల ఖానాపూర్ పాత తాలూకా లోని అభివృద్ధి పనులకు నిరోధకులుగా, విరోధకులుగా నాయకత్వాలు మారుతున్నారని పలువురు బహాటంగా విమర్శిస్తున్నారు గడచిన రెండు సార్లు కేసీఆర్ ప్రభుత్వంలొ అధిక శాతం నాయకులు అధికార పార్టీ వైపే మొగ్గుచూపి నా అనుకున్నంత అభివృద్ధి ఎందుకు జరగలేదు? నాయకులు గుండెల మీద ఆత్మ సాక్షిగా ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ ఖానాపూర్ పాత తాలూకా ఖానాపూర్ కడెం, దస్తురాబాద్, పెంబి,మండల ఆయా రాజకీయ పార్టీల నాయకులు, విప్లవ పార్టీలు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థల నాయకులు గ్రామ అభివృద్ధి, పాట్నాభివృద్ధి కమిటీలు ఏకతాటిపై చేరి ఈ తాలూకా అభివృద్ధికి కృషి చేయాలని

ఈ ప్రాంత ప్రజలు ముక్తా కంఠంతో కోరుతున్నారు.

## వర్షాలు కురవాలి రైతులు మురవాలి

**– పల్లెలన్నీ సిరిసంపదలతో తులతూగాలి**
**– బోథ్, విశ్వకర్మ సంఘం**



**బోథ్,జూలై 19 (ప్రజాజ్యోతి) :** వర్షాలు కురవాలి రైతులు మరువాలి అని బోథ్ విశ్వకర్మ సంఘం సభ్యులు ఆదివారం పోచమ్మకు బోనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండైన వ్యవసాయంతో దండిగా పంటలు ఉండాలని కోరుకున్నట్లుగా తెలిపారు. వరుణ దేవుడు కరుణించి ధాన్యరాసులతో బోథ్ ప్రాంతం తులతూగాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని పోచమ్మ కు ప్రత్యేక పూజలతో బోనాలు సమర్పించినట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రంగు రాజు విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెడిచేల్మ ప్రవీణ్ మాజీ అధ్యక్షులు పాలిక్ రమేష్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రఘుపతి ప్రసాద్, పాలిక్ సంతోష్ లక్ష్మణ్ శంకర్ టీచర్ సాగర్ ఉపాధ్యక్షులు రూపేష్ పాపేశ్వర్ గారు వేణు లక్ష్మణ్ అల్లి దాస్ విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి యువత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

**– సాక్‌పెల్లి సురేందర్**



**సారంగాపూర్, జులై 19,ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సాక్‌పెల్లి సురేందర్ మాట్లాడుతూ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రూప్-1, గ్రూప్-2 వంటి కీలక ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నోటిఫికేషన్లు జారీ చేయకపోవడం, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం, పేపర్ లీకేజీలు వంటి ఘటనలతో వేలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తును బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని ఆయన అన్నారు. ఇప్పుడు "పనికిమాలిన సభ" పేరుతో మరోసారి యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే సుమారు 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి, అర్హులైన నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించిందని తెలిపారు. అలాగే, రాబోయే రెండున్నరేళ్లలో కూడా మరిన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టి, యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇస్తోందని సాక్‌పెల్లి సురేందర్ అన్నారు.

# ఎస్ఐఆర్‌పై అవగాహన న్యాయ, సామాజిక సేవలపై ఎంపీజే సమావేశం

**జాతీయ ఓటర్ సవరణను వినియోగించాలి అధ్యక్షులు షేక్ ఖదీర్**

**ఖానాపూర్ జూలై 19 (ప్రజాజ్యోతి) :** జాతీయ ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఎంపీజే అధ్యక్షులు షేక్ ఖదీర్ అన్నారు. ఖానాపూర్‌లో ఆదివారం న్యాయ, సామాజిక సేవలతో పాటు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) అంశంపై మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ఖానాపూర్ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ముహమ్మదియా మసీదులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఖానాపూర్ యూనిట్ అధ్యక్షుడు షేక్ ఖాదిర్ (అడ్వకేట్) అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ఎంపీజే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ షోయబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ, న్యాయ, సామాజిక సేవల ద్వారా నిరుపేదలకు సహాయం అందించడమే ఎంపీజే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు పేర్కొన్నారు. సర్ కు సంబంధించిన నోటీసులు అందుకున్న ప్రజలకు వాటిని ఎలా పరిష్కరించుకోవాలో ఎంపీజే ద్వారా న్యాయపరమైన సూచనలు, అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఎంపీజే ఒక ప్రజా



సంక్షేమ ఉద్యమమని, తెలంగాణ రాష్ట్ర విభాగం గత ఆరు నెలలుగా వివిధ జిల్లాల్లో సర్ కు సంబంధించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు తమ హక్కులు, విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఖానాపూర్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ వాసే ఖాన్, సభ్యులు అబ్దుల్ ఘనీ, షేక్ నయీమ్, అతీక్ ఉద్దీన్ ఫైజ్, షాహిద్ అలీ, అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

**– వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం**
**– ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం...**
**– రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**





**మంచిర్యాల, 19, జులై (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభా వాన్ని సమిష్టిగా ఎదుర్కొందామని, రైతులంతా ఏకమై ఒకే నిర్ణయంతో వరి మినహా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ కుమార్ తివారి, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు మినహా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు 40 శాతం మాత్రమే వర్షపాతం నమోదు అయిందని, రాబోవు 3 నెలలలో కూడా ఈ పరి స్థితి కొనసాగే అవకాశం ఉందని, ఇది ఒక ప్రకృతి విపత్తు లాంటిదని తెలిపారు. సాగునీరు, త్రాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, ఈ కారణంగా ఈసారి నీటి లభ్యతలో లోటు ఉండడంతో వరి సాగులో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి ఇబ్బంది కారణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని, ఒకే నిర్ణయంతో ఈ సీజన్ లో వరి సాగు చేయవద్దని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావంతో రాబోవు ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, నవంబర్ నెలలో వర్షం కురిసే అవకాశం ఉన్నా పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. భూగర్భ జలం తక్కువగా ఉందని, రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, పప్పుధాన్యాలు, పత్తి, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి నీరు తక్కువ అవసరం ఉన్న పంటలు సాగు చేయాలని, అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తక్కువ సమయంలో పంట చేతికి వచ్చే తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.

మండలాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి ఆదాయం వచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వరి సాగు కారణంగా నష్టం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూసార పరీక్షలు నిర్వహించి కార్డులు అందించడం జరుగుతుందని, పంట సాగుకు అనుగుణంగా యూరియా అందించడం జరుగుతుందని తెలిపారు. జూన్ మాసంలో రైతు భరోసా అందించడం జరిగిందని, రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆదాయం వచ్చే పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు.

**చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం.......:** చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కొత్తగూడెం జంక్షన్ నుండి రావిచెట్టు పెద్ద చెరువు) జంక్షన్ వరకు 1 కోటి 40 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో నిర్మించిన బైపాస్ సి.సి. రోడ్డును జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లతో కలిసి రాష్ట్రమంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లా డుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, మురుగునీటి వ్యవస్థ, అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు ఉన్న ప్రాంతాలలో పనులను గుర్తించి, మంజూరు చేసి, పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రహదారి విస్తరణ పనులకు వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సహకరించడం అభినందనీయ మని, పట్టణ అభివృద్ధిలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. 6 కోట్ల 50 లక్షల రూపాయల పుష్కరాల నిధులు మం జూరు చేసి రహదారి అభివృద్ధి పనులు చేపట్ట డం జరుగుతుందని తెలిపారు. 1 కోటి 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో 20 షాపులను నిర్మించి నిరుపేద అర్హులైన వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని, రోడ్డు విస్తరణలో భూమి కోల్పోయిన నిజమైన వ్యాపారస్తులకు 50 మందికి షాపులు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దని తెలిపారు. పట్టణంలోని శివాలయం ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది చెన్నూర్ పట్టణానికి బహుమతిగా ఇచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రహ దారులను పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ సతి గృహాలలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బైపాస్ రోడ్డు నిర్మా ణంతో చెన్నూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని తెలిపారు. సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి, త్రాగునీరు, సోలార్ లైటింగ్ సిస్టం ఏర్పాటు పనులను వేగంగా నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం, విద్యాబోధన, పారిశుద్ధ్యం ఇతర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

గద్వాల జూలై 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రస్తుత ఎల్–నినో పరిస్థితులు,వాటి ప్రభావం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా ఇన్‌చార్జి,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన నిర్వహించనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు.ఈ కారణంగా ఆ రోజు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి ద్వారా తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి,సోమవారం కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని ఆయన విజ్ఞప్తి



# ఎల్‌నినో కమిటీ చైర్మన్‌గా డా. జి. చిన్నారెడ్డి నియామకం హర్షణీయం

- ప్రభుత్వ ముందస్తు చర్యలకు కమిటీ కీలకం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, జూలై 19 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డిని చైర్మన్‌గా నియమించడం హర్షణీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ వంటి కీలక రంగాలపై ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఈ కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించడం, జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించడం ద్వారా రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతమైన కార్యాచరణ అమలు అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. డా. జి. చిన్నారెడ్డి అనుభవం, పరిపాలనా దక్షత రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో కమిటీ సమర్థవంతంగా పనిచేసి రైతాంగానికి, ప్రజలకు అండగా నిలుస్తుందని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు..



# ఆవిద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

-ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకట రమణ

నాగర్ కర్నూల్ : 19 జులై : (ప్రజా జ్యోతి)
విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకట రమణ అన్నారు.అచ్చంపేట పట్టణంలోని మాస్టర్ మైండ్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకట్ రమణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో పుస్తకాల విక్రయాలను గుర్తించి పుస్తకాలనిల్వ గదిని సీజ్ చేసి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిదంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయకూడదని నిబంధన లను అతిక్రమిస్తే బోర్డు నిబంధన ప్రకారం చట్టపర చర్యలు తప్పవని,ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలని, విద్యార్థుల ప్రయోజనాలకు భంగంకలిగే చర్యల్ని సహించ బోమని హెచ్చరించారు.



# రూ.50 వేల సెల్‌ఫోన్‌ను యజమానికి అప్పగించిన నిజాయితీ గల ఆటో డ్రైవర్‌కు జిల్లా ఎస్పీ ప్రశంసలు

మహబూబ్‌నగర్, జూలై 19 (ప్రజా జ్యోతి బ్యూరో ):
సుమారు రూ.50 వేల విలువైన సెల్‌ఫోన్‌ను ఎలాంటి ఆశ లేకుండా పోలీసుల ద్వారా అసలు యజమానికి అప్పగించిన ఆటో డ్రైవర్ అబ్దుల్ హఫీజ్ నిజాయితీని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందించారు. ఆదివారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి వెంకట్ రాజు తెలంగాణ చౌరస్తా నుంచి రైల్వే స్టేషన్‌కు ఆటోలో ప్రయాణించారు. ఈ క్రమంలో ఆయన ప్యాంటు జేబులో ఉన్న సెల్‌ఫోన్ జారి ఆటో వెనుక సీటు పక్కనున్న సందులో పడిపోయింది. రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తర్వాత ఫోన్ కనిపించకపోవడంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరోవైపు ప్రయాణికుడిని దించిన అనంతరం మరో పనికి వెళ్లిన ఆటో డ్రైవర్ అబ్దుల్ హఫీజ్, పని పూర్తయ్యాక ఆటోను శుభ్రం చేస్తుండగా సీటు పక్కన సెల్‌ఫోన్ కనిపించింది. అది ప్రయాణికుడిదేనని గుర్తించిన ఆయన వెంటనే సెల్‌ఫోన్‌ను తీసుకుని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఇన్‌స్పెక్టర్ కు అప్పగించారు. ఇదే సమయంలో ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తుండగా, అబ్దుల్ హఫీజ్ స్వచ్ఛందంగా స్టేషన్‌కు చేరుకుని సెల్‌ఫోన్ అందజేశారు. అనంతరం పోలీసులు సెల్‌ఫోన్‌ను యజమాని వెంకట్ రాజుకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ, ఇతరుల ఆస్తి లభించినప్పుడు దానిని యజమానికి లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ అబ్దుల్ హఫీజ్ ప్రదర్శించిన నిజాయితీ, బాధ్యతాయుతమైన వైఖరి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.




# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేదే నిజమైన జర్నలిజం

- ప్రజాహితం కోసం నిష్పక్షపాత వార్తలే రాయాలి
- వనపర్తి జర్నలిస్టులు నా ఆత్మీయులు
- రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూలై 19 (ప్రజాజ్యోతి):
ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు ప్రజాహితం కోసం నిష్పక్షపాతంగా వార్తలు రాసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్, డీసీసీ చీఫ్ శివసేన రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా జర్నలిస్టులు తన ఆత్మీయులని, ఆత్మబంధువులని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో నిర్వహించిన రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణా శిబిర ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మారుతున్న సాంకేతిక పరిణామాలు, డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో జర్నలిస్టులు నిరంతరం తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాజకీయ, అధికార ఒత్తిళ్లకు లొంగకుండా వాస్తవాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావాలని, ఫేక్ న్యూస్ పెరుగుతున్న నేపథ్యంలో ఫ్యాక్ట్ చెకింగ్, నైతిక విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా, యూట్యూబ్ వేదికల్లో పనిచేసే జర్నలిస్టుల్లోనూ విశేష ప్రతిభ ఉందని, నిజాయితీగా పనిచేసే వారికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం వృత్తికి నిరంతర అధ్యయనం అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ జర్నలిస్టుల నైపుణ్యాల పెంపు కోసం రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరంలో సీనియర్ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, మార్కండేయ, సుధాకర్ రెడ్డి, గోవింద్ రెడ్డి డిజిటల్ జర్నలిజం, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), మీడియా నైతిక విలువలు, సమకాలీన జర్నలిజం అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో మీడియా పాత్రపై నిపుణులు వివరించారు. ఈ సందర్భంగా సామాజిక సందేశంతో రూపొందిన "నెరవేరిన కల" ఫీచర్ చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శులు మధు, శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, అధికారులు, వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# కల్తీ కల్లు మాఫియాకు అడ్డుకట్ట ఎప్పుడు.?

- సీహెచ్ తయారీ కేంద్రాలపై దాడులు... అసలు సూత్రధారులపై చర్యలే కీలకం.!

మహబూబ్‌నగర్, జూలై 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
సామాన్య ప్రజలు తాగే కల్తీ కల్లు తయారీ, విక్రయాల వెనుక నడుస్తున్న మాఫియా వ్యవస్థ మరోసారి బట్టబయలైంది. హైదరాబాద్ ఎక్సైజ్ ఈగల్ బృందం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం తాటికొండ గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన నిషేధిత "సీహెచ్" తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి భారీ స్థాయిలో యంత్రాలు, ముడిసరుకు, తయారైన పదార్థాన్ని స్వాధీనం చేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం అడ్డాకుల మండలానికి చెందిన వ్యక్తి యంత్రాలతో సీహెచ్ తయారు చేసి రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇతర జిల్లాల్లో పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈగల్ బృందం ఆది వారం తెల్లవా రుజామున ఆకస్మికంగా దాడులు నిర్వహించింది. ప్రస్తుతం12 మంది నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగుతోంది.

చిన్న వారిపై కేసులు... పెద్దలపై ఎందుకు మౌనం.?
ఈ దాడితో మరోసారి కీలక ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. కల్తీ కల్లు తయారీలో ఉపయోగించే సీహెచ్ తయారీ కేంద్రాలు యంత్రాలతో, పెద్ద ఎత్తున నిర్వహించబడుతున్నా, అవి చాలా కాలంగా అధికారుల దృష్టికి రాకపోవడం ఎలా.? రాష్ట్రవ్యాప్తంగా సరఫరా జరిగేంత పెద్ద నెట్‌వర్క్ ఉన్నా స్థానిక స్థాయిలో ఎలాంటి సమాచారం లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

మామూళ్ల ఆరోపణలు... విచారణ అవసరం
కల్లు వ్యాపారంలో అక్రమాలు, కల్తీ పదార్థాల వినియోగంపై ఎక్సైజ్ శాఖలో కొంతమంది సిబ్బంది మామూళ్లకు అలవాటు పడి కళ్లుమూస్తున్నారనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమా? కాదా? అనేది సమగ్ర దర్యాప్తుతోనే తేలాల్సి ఉంది. నిజంగా ఎవరైనా అధికారుల నిర్లక్ష్యం లేదా అక్రమాలకు సహకారం ఉంటే వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.




ప్రజల ఆరోగ్యంతో చెలగాటం:
నిషేధిత రసాయనాలతో తయారయ్యే కల్తీ కల్లు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదకరం. ఇలాంటి పదార్థాల వినియోగం వల్ల అనారోగ్య సమస్యలు, ప్రాణాపాయ పరిస్థితులు కూడా తలెత్తే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ లాభాల కోసం కొందరు అక్రమ వ్యాపారులు ఈ దందాను కొనసాగించడం ఆందోళన కలిగిస్తోంది.
అసలు సూత్రధారుల వరకు చేరుతారా.?
ప్రస్తుతం ఎక్సైజ్ ఈగల్ బృందం, నార్కోటిక్ హైదరాబాద్ బృందం సీహెచ్ తయారీ కేంద్రాన్ని గుర్తించి దాడులు నిర్వహించడం స్వాగతించదగ్గ పరిణామమే. అయితే కేవలం తయారీదారులు, కూలీల వద్దే విచారణ ఆగిపోకుండా, ఈ నెట్‌వర్క్ వెనుక ఉన్న నిర్వాహకులు, పెట్టుబడిదారులు, సరఫరాదారులు, కొనుగోలుదారులు, అలాగే ఎవరి సహకారంతో ఈ వ్యవస్థ నడుస్తుంది, నడిచిందన్న కోణంలోనూ దర్యాప్తు జరిగితేనే కల్తీ కల్లు మాఫియాకు శాశ్వత అడ్డుకట్ట పడుతుంది.

# తైక్వాండో క్రమశిక్షణతో.. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు

- అచ్చంపేటలో ఘనంగా జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్–2026

నాగర్ కర్నూల్ జిల్లా జూలై 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
క్రీడలతో యువత శారీరక దృఢత్వం మనోధైర్యం క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కలిగే లక్షణాలను మెరుగు పరుస్తాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నల్లమల్ల ముద్దుబిడ్డ, సీనియర్ రాజకీయ నాయకులుపబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు వారు స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో...ఛాంపియన్‌షిప్–2026 పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాల క్రీడాకారులు క్యోరుగి, పూమ్సే విభాగాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్లిక్ క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు హాజరై ప్రసంగిస్తూ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ యువతలో ఆత్మరక్షణ నైపుణ్యాలనుపెంపొందించడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించే పట్టుదల, ఏకాగ్రతను అలవర్చుతుందని పేర్కొన్నారు . గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తల్లిదండ్రులు, క్రీడా సంఘాలు మరింత ప్రోత్సాహం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు .
తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. శ్రీహరి మాట్లాడుతూ తైక్వాండో ఒలింపిక్ క్రీడగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.. జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాల్లో విద్య, ఉద్యోగ అవకాశాల్లో స్పోర్ట్స్ కోటా కింద 2 శాతం రిజర్వేషన్ అమలులో ఉందని చెప్పారు. తైక్వాండో ద్వారా అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు, బీటెక్ కళాశాలల్లో ప్రవేశాలు సాధించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి చెందిన యువత కూడా క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తపరిచారు . నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 46 మంది క్రీడాకారులను ఆగస్టు 8, 9, 10 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను అక్టోబర్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఉజ్జయినిలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు ఆతిథ్యమిచ్చి సహకరించిన అచ్చంపేట పబ్లిక్ క్లబ్ నిర్వాహకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పబ్లిక్ క్లబ్ నేతృత్వంలో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించడం అభినందదాయకమని ప్రెస్ క్లబ్ ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి, తైక్వాండో అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయాం, కోశాధికారి పోకల ప్రవీణ్, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు, నాగర్‌కర్నూల్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి బి. శేఖర్, కోచ్‌లు, రెఫరీలు, న్యాయనిర్ణేతలు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు,క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# శుభం రెస్టారెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర

నాగర్ కర్నూల్ : 19 జులై (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ బాధం రమేష్ తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన "శుభం రెస్టారెంట్" ను ప్రారంభోత్సవం చేశారు.అనివార్య కారణాలతో ఈ కార్యక్రమానికి హాజరు కాని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అవాంచ మాధవి,పలువురు ప్రజా ప్రతినిధులు, రెస్టారెంట్ యాజమాన్యం పలువురు నాయకులు పాల్గొన్నారు.




# డిగ్రీ కళాశాలలో బీకాం,బి.ఎస్.ఎఫ్.ఐ కోర్సులకు అదనపు సెక్షన్

-విద్యార్థులకు సువర్ణ అవకాశం

నాగర్ కర్నూల్ :19 జులై (ప్రజా జ్యోతి)
రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గుర్తింపు పొందిన నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆర్ట్స్–కామర్స్ డిగ్రీ కళాశాల మరో మైలురాయిని అందుకుంది.ప్రస్తుత విద్యా సంవత్సరం 2026–27 కి గాను కళాశాలలో ప్రవేశపెట్టిన బి కామ్–బి ఎస్ ఎఫ్ ఐ కోర్సు కు విద్యార్థుల నుండి ఊహించని రీతిలో స్పందన లభించిందని ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరగడంతో,విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్య కమిషనరేట్ ఆదేశాల మేరకు ఈ కోర్సులో మరో సెక్షన్ను అదనంగా చేర్చిందని కళాశాల ప్రిన్సిపల్ గీతాంజలి తెలిపారు.ప్రస్తుత కార్పొరేట్ రంగంలో బ్యాంకింగ్,ఫైనాన్స్,ఇన్సూరెన్స్ విభాగాలకున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ కోర్సును రూపొందించారని ఈ కోర్సుద్వారా విద్యార్థులకు బ్యాంకులు,ఇన్సూరెన్స్ కంపెనీలు,NBFC లు మరియు వివిధ కార్పొరేట్ ఫైనాన్స్ సంస్థలు నైపుణ్యంగల గ్రాడ్యుయేట్లను క్యాంపస్ రిక్రూట్ మెంట్ ద్వారా ఎంపికలు చేసుకుంటున్నాయని, కేవలం థియరీ మాత్రమే కాకుండా బ్యాంకింగ్ రికార్డులు,స్టాక్ మార్కెట్ ట్రేడింగ్,ఇన్సూరెన్స్ విధానాలు,డిజిటల్ పేమెంట్స్ వంటి ఆధునిక అంశాలపై పరిశ్రమల అవసరాలకనుగుణంగా ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి చదువుతో పాటు సంపాదన విద్యార్థులు చదువుకుంటూనే ప్రముఖ సంస్థలలో అప్రెంటిస్‌షిప్తో ప్రాక్టికల్ అనుభవంతో పాటు ప్రతి నెల స్టైఫండ్ పొందే అవకాముందని కోర్సులో భాగంగానే ఉపాధి నైపుణ్యాలను పెంచే NISM, IRDA,Tally వంటి అంతర్జాతీయ ప్రమాణాలు గల సర్టిఫికేషన్ కోర్సులను అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం మార్కెట్లో BFSI రంగంలో నిపుణుల కొరత ఎక్కువగా ఉండటం,సాంప్రదాయ కోర్సుల తో పోలిస్తే ఇందులో పోటీ తక్కువగా ఉండటంతో విద్యార్థులు త్వరగా స్థిరపడవచ్చని విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ బోధనా నాణ్యత తగ్గకుండా చూసేందుకు ప్రతి విద్యార్థిపై శ్రద్ధ వహించేందుకు వీలుగా కొత్త సెక్షన్‌ను అందుబాటులోకితెచ్చి దీని ద్వారా విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, డిజిటల్ ల్యాబ్స్,అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన శిక్షణా సౌకర్యాలు సమకూరనున్నా యన్నాయి.BFSI రంగంలో అద్భుతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే విద్యార్థులకు ఓ సువర్ణ వకాశమని,గ్రామీణ ప్రాంత విద్యార్థులు కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలను సాధించేందుకు కోర్సు ఎంతో దోహదపడుతుందని ఆసక్తి గల విద్యార్థులు ఈ కోర్సులో చేరాలనుకునే విద్యార్థులు వివరాలకు నేరుగా నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆర్ట్స్– కామర్స్ డిగ్రీ కళాశాలను సందర్శించవచ్చని వివరాలకు హెల్ప్‌లైన్ నె.8341490263 లో సంప్రదించాలని అన్నారు.



# పాలమూరు ప్రాజెక్టులపై రాజకీయాలకు అతీతంగా పోరాటం చేయాలి: మాజీ మంత్రి విరసనోల్ల. శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, జూలై 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పోరాటం చేయాలని మాజీ మంత్రి విరసనోల్ల. శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు చెరువులను నింపడం ద్వారా సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచామని తెలిపారు. గతంలో జిల్లాలో కేవలం రెండు లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగేదని, తమ ప్రభుత్వ హయాంలో అది దాదాపు పది లక్షల ఎకరాలకు పెరిగిందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా మహబూబ్‌నగర్‌లో గతంలో 14 రోజులకు ఒకసారి వచ్చే తాగునీటిని ప్రతిరోజూ అందించేలా చర్యలు తీసుకున్నామని, కృష్ణా జలాలను ఇంటింటికీ అందించడంతో పాటు తండాలు, గ్రామాలు, పట్టణాలకు తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయితే రైతులకు అపార ప్రయోజనం కలుగుతుందని, వరదల సమయంలో వచ్చే నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన సామర్థ్యంతో ప్రాజెక్టును



రూపకల్పన చేశామని తెలిపారు. ప్రాజెక్టులో మిగిలిన పనులు పూర్తి చేస్తే సుమారు 12.32 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని పేర్కొన్నారు. టెండర్లు రద్దు చేయడం వల్ల పనులు ఆలస్యమయ్యాయని, ప్రస్తుత బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జూరాల ప్రాజెక్టు సామర్థ్యం 11 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6–7 టీఎంసీల నీరు కూడా నిల్వ ఉండటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తెలంగాణకు సాగునీరు దక్కకుండా చేసే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్‌డీఎస్ పరిధిలో అక్రమంగా చేపడుతున్న పనులను అరికట్టాలని, ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపు అంశంపై న్యాయపరంగా ముందుకు వెళ్లాలని సూచించారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులను ఫొటోలతో సహా వివరించి, జిల్లా ప్రయోజనాల కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ప్రేమ పేరుతో విద్యార్థినిని వేధించిన యువకుడు అరెస్ట్

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై 19:నారాయణపేట జిల్లా మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దిరిపాడు కేజీబీవీ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిని ప్రేమించాలంటూ వేధించిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం బొమ్మనపాడు గ్రామానికి చెందిన సాయి కార్తీక్ (20) అనే యువకుడు కళాశాలలో చదువుతున్న విద్యార్థినిని ప్రేమ పేరుతో పలుమార్లు వేధించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కేసును దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని ఆదివారం రోజు అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా రిమాండ్ విధించారు.ఈ విషయాన్ని మద్దూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బిజ్జ శ్రీనివాసులు తెలిపారు. మహిళలు, బాలికలను వేధించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.



# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్
- రూ.15 లక్షల లాభాలతో ఆదర్శ గ్రామైక్య సంఘం ప్రగతి



**పర్వతగిరి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కల్లెడ గ్రామంలో ఆదర్శ గ్రామైక్య సంఘం మహాసభను అధ్యక్షురాలు నీలం సంధ్యారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ హాజరై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకు రుణాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆదర్శ గ్రామైక్య సంఘం ఈ ఏడాది రూ.15 లక్షల లాభంతో విజయవంతంగా కొనసాగుతున్నందుకు అభినందనలు తెలిపారు. గ్రామైక్య సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తూ సమర్థవంతంగా పనిచేస్తున్న వీఓఏ సుజాతను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజీర్, సీసీ దేవేందర్, సీఓ శ్రీను, వీఓఏ సుజాత, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**కన్నాయిగూడెం, జూలై 19 (ప్రజా జ్యోతి) :** కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఫినిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన యువకుడు దుర్గం రాజ్‌కుమార్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వృద్ధులు, రోగులు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు రోగులకు అవసరమైన సూచనలు అందించగా, కంటి ఆపరేషన్ అవసరమైన వారిని తదుపరి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జాడి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని సందర్శించి నిర్వాహకులను అభినందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత, యువకులు, గ్రామస్తులు పాల్గొని శిబిరం విజయవంతం కావడానికి సహకరించారు. నిర్వాహకులు శిబిరం నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుండి సంగెం మండలంలో నిషేధాజ్ఞలు...

- ముందస్తు అనుమతి లేకుండా సభలు ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు
- ఒక నెల రోజుల పాటు అమలులో ఉండనున్న ఉత్తర్వులు
- సంగెం ఎస్సై వంశీకృష్ణ హెచ్చరిక




**సంగెం, జూలై 19 (ప్రజాజ్యోతి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంతతను కాపాడే ఉద్దేశంతో సోమవారం (జూలై 20) నుండి మండల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులోకి రానున్నట్లు సంగెం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ నిబంధనలు వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**అనుమతి తప్పనిసరి.. లేదంటే చర్యలు :** మండల పరిధిలో పోలీస్ కమిషనర్ ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహిరంగ సభలు, ధర్నాలు, సమావేశాలు, ఊరేగింపులు (ర్యాలీలు) నిర్వహించకూడదని ఎస్సై స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై చట్టప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

**వీరికి మాత్రమే మినహాయింపు :** ఈ నిషేధాజ్ఞల నుండి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారులు, హోంగార్డులు, మిలిటరీ సిబ్బందితో పాటు సాంప్రదాయకంగా జరిగే అంత్యక్రియల ఊరేగింపులకు మాత్రమే మినహాయింపు ఉంటుందని తెలిపారు.

**నెల రోజుల పాటు అమలు :** ఈ నిషేధాజ్ఞలు జూలై 20వ తేదీ ఉదయం 06:00 గంటల నుండి ఆగస్టు 19వ తేదీ ఉదయం 06:00 గంటల వరకు (ఒక నెల రోజుల పాటు) అమలులో ఉంటాయని ఎస్సై వంశీకృష్ణ వివరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు.

# రాపాక ప్రశాంత్ సమాజ సేవకు అవార్డు ప్రధానము

- వింగ్స్ ఆఫ్ ఫైర్ ఫౌండేషన్ ఆధ్వర్యములో నిర్వహించిన సమావేశంలో అవార్డు స్వీకరించిన రాపాక ప్రశాంత్



**రాయపర్తి జులై 19 ప్రజాజ్యోతి :** కాళోజి కళాక్షేత్రంలో వింగ్స్ ఆఫ్ ఫైర్ ఫౌండేషన్ వారు నిర్వహించినటువంటి మారకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులో రాపాక ప్రశాంత్ ఆదివారం గౌరవ అతిథులుగా పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా రాపాక ప్రశాంత్ చేస్తున్నటువంటి సమాజ సేవను గుర్తించి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ పాషా (డిజేబులిటీ నేషనల్ ప్రెసిడెంట్) వారు మరియు రాష్ట్ర అధ్యక్షులు వారి చేతుల మీదుగా అవార్డును స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రాపాక ప్రశాంత్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో (కాట్రపల్లి) గ్రామములో పుట్టిపెరిగి ఈనాడు డిసబిలిటీ జాతీయ అధ్యక్షులుగా ఎదిగిన పాషాకి అభినందనలు తెలియజేస్తూ అదేవిధంగా వారి ఫౌండేషన్ తరపు నుండి నా సమాజ సేవను గుర్తించి నాకు ఈ అవార్డును అందించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ భవిష్యత్తు కాలంలో మరిన్ని సేవలు చేస్తానని ఫౌండేషన్ వారికి ఎప్పటికి రుణపడి ఉంటాను అని అన్నారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

## 150 మందికి ఆరోగ్య పరీక్షలు





**హనుమకొండ,జూలై 19(ప్రజాజ్యోతి) :** కాకతీయ విశ్వవిద్యాలయ సాంకేతిక సిబ్బంది సంఘం సహకారంతో సిరి వైద్య సేవా సంస్థ, థైరోకేర్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 150 మందికి రక్తంలో చక్కెర, రక్తపోటు పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అలాగే థైరాయిడ్, రక్తంలోని కొవ్వు శాతం, విటమిన్ డి--3, విటమిన్ బి--12, గుండెపోటు ప్రమాద నిర్ధారణ, సమగ్ర ఆరోగ్య పరీక్షలను యాభై నుంచి డెబ్బై శాతం వరకు రాయితీతో అందుబాటులో ఉంచారు. శిబిరానికి సాంకేతిక సిబ్బంది సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎన్. రాము, గౌరవ అధ్యక్షుడు వి. నందయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చేత్లపల్లి నరేందర్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా, సురేష్, శ్రవణ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ముప్పై సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకుని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం చేత్లపల్లి నరేందర్‌ను సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శిబిరం విజయవంతానికి సహకరించిన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు వి.నందయ్యతో పాటు సభ్యులందరికీ నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్ నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై అధికారులు, రైతులతో సమీక్ష

అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను రైతులు పాటించాలి ఎమ్మెల్యే






**నర్సంపేట జూలై 19 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణంలోని రైతు వేదికలో ఎల్ నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై జిల్లా కలెక్టర్, రెవిన్యూ, నీటిపారుదల, వ్యవసాయ, పశుసంవర్ధక, విద్యుత్ శాఖ అధికారులు రైతులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మిక్షించారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని శాస్త్రవేత్తలు చెప్పారని కానీ ఎల్ ని నో ప్రభావంతో ఉత్తర భారతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని దక్షిణ భారతంలో వర్షాభావ పరిస్థితి ఏర్పడుతుందని రైతులు అధిక నీరు ఉపయోగపడే పంటలు కాకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని చిరుధాన్యాలు పప్పు దినుసులు నూనె దినుసులు వంటివి సాగు చేయాలని తద్వారా అధిక లాభంతో పాటు తక్కువ నీటి వినియోగం ఉంటుందని సూచించారు. పాకాల సరస్సు 3.26 టీఎంసీల నీరు సామర్థ్యం కలిగినప్పటికీ ప్రస్తుతం 14 ఫీట్ల నీరుమాత్రమే ఉన్నాయని ఆ నీటిని వినియోగిస్తే పశుపక్షాలకు, ప్రజలకు త్రాగునీటికి సైతం ఇబ్బందులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదుల నీటిని పాకాల కు తీసుకురావడానికి కనీసం 90 రోజులు పడుతుందని మూడు నెలలు అయితే మాత్రమే పూర్తిస్థాయి నీటిమట్టం వస్తుందని ప్రస్తుత పరిస్థితుల్లో గోదావరి నీరు రావాల్సినంత వస్తున్నప్పటికీ ముందు ముందు రోజుల్లో నీరు రాకపోతే వ్యవసాయం దెబ్బతింటుందని వరి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతారని సూచించారు ప్రస్తుతం ఆరుతడు పంటలు వేసుకొని రాబోయే ఆగస్టు సెప్టెంబర్ నెలలో వర్షాలు వస్తే రవి పంటను ముందస్తుగా వేసుకొని రైతులందరూ లబ్ధి పొందవచ్చు అని సూచించారు.

ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉనికి చాటుకోవడం కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తూ పాకాల తూములు విప్పుతామని పోయినంతమాత్రాన రైతులు వారిని నమ్మి వరి నాట్లు వేస్తే నీటి ఎద్దడితో తీవ్ర నష్టపోతారని ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయం చేయడానికి రైతులను వాడుకోవద్దని ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని వర్షాభావ పరిస్థితుల్లో రైతులతో రాజకీయ వ్యూహాలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనం అని, ఇలాంటి పరిస్థితులను రైతులు ప్రజలు గమనించాలని ప్రతిరోజు శాస్త్రవేత్తలు అధికారులు కరువు పరిస్థితిపై వివరిస్తున్నారు అన్న విషయాన్ని గమనించాలని కోరారు. పాకాల చెరువు, రంగయ్య చెరువు, మాదానపేట చెరువు కింద వ్యవసాయం చేసే రైతులు రాజకీయాలకతీతంగా అఖిలపక్ష కమిటీలు వేసుకొని సమాలోచనచేసి సూచించాలని తద్వారా అధికారులతో ప్రభుత్వం పని చేపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ, జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటి ఎన్నికల్లో ప్రతి రైస్ మిల్లర్‌కు ఓటు హక్కు కల్పించాలి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వానికి సీఎంఆర్ పెట్టే రైస్ మిల్లర్లు అందరికి త్వరలో జరిగే రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో ఓటు హక్కుకల్పించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ ఆరు జిల్లాలకు చెందిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..2013 నుండి అసోసియేషన్‌కు ఎన్నికలు జరగకపోవడంతో అప్పటి నుండి ఒకే కార్యవర్గం అధికారంలో ఉందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఉన్న మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించడంలో ఆ కార్యవర్గ కమిటీ పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. మిల్లర్ల సంక్షేమానికి వారు చేసిందేమి లేదని అన్నారు. దీంతో సదరు అసోసియేషన్ నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా రైస్ మిల్లర్లు బయటకు వచ్చినట్లు పేర్కొన్నారు. తిరుగుబాటుకు భయపడ్డ రాష్ట్ర కమిటి అసోసియేషన్ కార్యవర్గాన్ని రద్దుచేసిందని, ఇది ఉమ్మడి జిల్లా రైస్ మిల్లర్స్ సాధించిన విజయమని స్పష్టం చేశారు. అయితే పాత బై లా ప్రకారంగా 25 వేల మెట్రిక్ టన్నుల సిఎంఆర్ కు ఒక ఓటు అని నిర్ణయించారని, ఇది రైస్ మిల్లర్ల సంక్షేమానికి పూర్తి విరుద్ధమని వెల్లడించారు. రైస్ మిల్లు నడుపుతున్న ప్రతి రైస్ మిల్లు యజమానికి ఓటు ఒక కల్పించాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు.దీనికోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లను సమీకరించి ఎన్నికల కమిటీపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. ఉద్యమ కార్యచరణ సిద్ధమైందని,రైస్ మిల్లర్లు అందరూ సంఘటితం కావాలని కోరారు.ఈ సమావేశంలో ఆల్‌ఇండియా రైస్ మిల్లర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు తోట సంపత్ కుమార్,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవునూరి అంజయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్, జనగామ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, భూపాలపల్లి జిల్లా గౌరవాధ్యక్షుడు కోరే రవి,మహబూబాద్ జిల్లా కోశాధికారి సతీష్,వివిధ జిల్లాల కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టిపిసిసి కార్యదర్శి పిల్ల సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి జూలై 19 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలంలో గత కొద్ది రోజుల క్రితం కొండాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఎనగందుల మురళి సతీమణి ఎనగందుల పుష్పలీల మరణించడం జరిగింది .వారి కుటుంబ సభ్యులను ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించిన టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్ల సుధీర్ రెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు, ఆకుల సురేందర్ రావు ఎక్స్ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి నయీమ్,గట్టికల్ సర్పంచ్ చెవ్వ కాశినాదం ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బార్ కౌన్సిల్ సభ్యుడు ముద్దసాని సహోదర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ బార్ అసోసియేషన్ ప్రతినిధులు



**జనగామ జిల్లా ప్రతినిధి, జులై 19 (ప్రజాజ్యోతి) :** బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డిని జనగామ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మన్నే సత్తయ్య, సీనియర్ న్యాయవాది పసునూరి మురళి, వెనుగందుల ఉమాపతి, లోక్కుంట్ల సృజన్ కుమార్ తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా న్యాయవృత్తి అభివృద్ధి, బార్ అసోసియేషన్ సంక్షేమం, యువ న్యాయవాదుల ప్రోత్సాహం, రానున్న కార్యక్రమాలు, న్యాయరంగంలోని సమకాలీన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముద్దసాని సహోదర్ రెడ్డి అందించిన విలువైన సూచనలు, సలహాలు, మార్గదర్శకాలను ప్రతినిధులు అభినందిస్తూ స్వీకరించారు. అనంతరం ముద్దసాని సహోదర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి తమ గౌరవాభివందనలు తెలిపారు. ప్రతిగా ఆయన జనగామ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మన్నే సత్తయ్యకు కండువా కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఆప్యాయ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో న్యాయవాదుల ఐక్యత, వృత్తి అభివృద్ధి, బార్ అసోసియేషన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సానుకూలంగా చర్చించి, సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.

# కోడూరు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిగా పూజరి మల్లయ్య



**రఘునాథపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ అధ్యక్షుడిగా పూజారి మల్లయ్య నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఈ సందర్భంగా పూజారి మల్లయ్య మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలతో కలిసి నిరంతరం పనిచేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, పూజారి మల్లయ్య నాయకత్వంలో పార్టీ గ్రామంలో మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాగంటి అంజయ్య,గొరిగే యాదయ్య, సానిక చంద్రయ్య, చాగంటి సోమయ్య దాసరి, చంద్రయ్య దాసరి బిక్షపతి, దాసరి తిరుపతి, కొలుపుల వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణ

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 19 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శాఖ యూనిట్లలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో అవుట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయుటకు నిర్వహించిన వ్రాత పరీక్షలు విజయవంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ యూనిట్ -1 , 2 విభాగాల్లో ఖాళీగా ఉన్న పలు పోస్టులను భర్తీ చేయుటకు గాను ఆదివారం జనగామ కలెక్టరేట్ లో పరీక్ష ను నిర్వహించారు. అదనపు కలెక్టర్ బెన్ షాలోం తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్.డి.సి 1,2 విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్ట్ లలో అవుట్ సోర్సింగ్ పద్ధతి పై భర్తీ చేయుటకు , ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అంతకుముందు పరీక్ష హాజరైన అభ్యర్దులకు, ఇన్విజిలేటర్లకు ప్రభుత్వ నిబంధనలు, విధివిధానలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశము చేశారు. ఈ పరీక్షకు 2 గంటల సమయం కేటాయించామని అన్నారు. అభ్యర్దులు ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకుని జాగ్రత్తగా వ్రాయాలన్నారు. స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శాఖ యూనిట్ -1 , 2 లో వివిధ విభాగాల్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ , చైన్‌మెన్ , స్వీపర్, ఆఫీసు సబార్డినేట్ పోస్టులకు మొత్తం 615 మంది అభ్యర్దులు దరఖాస్తులు స్వీకరించగా, 446 మంది అభ్యర్దుల పరీక్షకు హాజరు అయ్యారని, మిగతా 169 మంది అభ్యర్థులు వ్రాత పరీక్షకు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. ఈ వ్రాత పరీక్ష ప్రక్రియను పూర్తిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహణలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆర్. కుమారస్వామి, జీసీడిఓ గౌషియాబేగం, విద్యాశాఖల సిబ్బంది పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

# సంగెం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కట్ల నాగరాజు

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం:డిసిసి జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అయూబ్
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపిన నాగరాజు



**సంగెం, జూలై 19 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ నూతన ఎస్సీ సెల్ సంగెం మండల అధ్యక్షులుగా నల్లబెల్లి గ్రామానికి చెందిన కట్ల నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని వినాయక గార్డెన్‌లో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిలువేరు శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అయూబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహ్మద్ అయూబ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను, కార్పొరేషన్ నిధులను అర్హులైన లబ్ధిదారులకు అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో నూతన ఎస్సీ సెల్ గ్రామ కమిటీలను వెంటనే నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే సంగెం మండల అధ్యక్షులుగా కట్ల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, ఎస్సీ సెల్ జిల్లా కమిటీకి కట్ల నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో పార్టీ బలోపేతానికి, దళితుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని నాగరాజు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కుమ్మర్ల బోనాల పండుగలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి : అశాడ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణం లో బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. ఆనవాయితీగా ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మ తల్లి కి కుమ్మర్లు తొలి బోనం సమర్పించారు. ఐబి నుండి మొదలుకుని ఎల్లమ్మ గుడి వరకు బోనాలను ఊరేగించారు. డిసిసి







అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఈ బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆశాడమాసం అత్యంత పవిత్రమైన మాసం అన్నారు. ఆశాడ మాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు శైలేష్ రెడ్డి, కృష్ణ, అశ్విన్, కాంగ్రెస్ నాయకుడు శ్రీశైలం, కుమ్మరి సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

–
అశాడ మాసం సందర్భంగా సంగారెడ్డి ఎఫ్అర్ఎస్ ఎల్లమ్మకు తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

★ ఎమ్మెల్యే కొనింటితో మాణిక్ రావు

జహీరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి న్యూస్) మొగుడంపల్లి మండలం మన్నాపూర్ , జాంబౌర్ బౌడి తండా, మిర్జంపల్లి తండా , మొగుడంపల్లి మండల కేంద్రంలో మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, గార్లతో మండలం లో పర్యటించి ూ×= ప్రక్రియను శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సమీక్షించారు. ప్రతి ఓటు అత్యంత కీలకం మీ వార్డు/గ్రామ బూత్ ల పరిధిలో జరుగుతున్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనండి. బూత్ లెవల్ ఆఫీసర్ (దీూూ)తో సమన్వయం చేసుకొని ప్రతి అర్హత ఓటు ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. అలాగే మన బూత్ లెవల్ ఏజెంట్ (దీూూ)తో కలిసి ప్రతి ఓటరికి అవసరమైన సహకారం అందించి,ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయించాలి అని అన్నారు .ఈ కార్యక్రమంలో గోపాల్, సురేష్, ఈశ్వర్ రెడ్డి, సంజీవ్ పవార్ ,తిమోతి, దేవిదాస్ జాదవ్,





నాగిశేట్టి , ఈశ్వర్, అంజన్న, సంజు రాథోడ్ రాంశెట్టి, లింబాజీ, చందర్, అర్జున్నపాకర్, రాములు, షికారి గోపాల్ , జెట్యప్పా , బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

★ నారాయణఖేడ్‌లో విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసీ సమావేశం

నారాయణఖేడ్, జూల్19, (ప్రజాజ్యోతి): విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నారాయణఖేడ్‌లో జోగిపేట డివిజన్ స్థాయి విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో మహాధర్నా నిర్వహణకు సంబంధించిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ఆర్టిజన్ కార్మికుడు మహాధర్నాలో తప్పనిసరిగా పాల్గొని కార్మికుల ఐక్యతను చాటాలని, న్యాయమైన డిమాండ్ల సాధనకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల





పరిరక్షణ కోసం ఈ మహాధర్నా కీలకమని పేర్కొన్నారు.

**పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు**

జోగిపేట డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్ల ఆర్టిజన్ కార్మికులు భారీ సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా, జోగిపేట డివిజన్ జేఏసీ నాయకులు ఉద్యమ కార్యాచరణపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ రంజిత్, కన్వీనర్ రాజేందర్, వైస్ చైర్మన్ జోగినాథ్, కో-కన్వీనర్ నారాయణ గౌడ్, అలాగే ప్రవీణ్ కుమార్, మహిపాల్ రెడ్డి, సాయిలు, ప్రవీణ్, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డల పెద్ద దిక్కు శాంతి ఫౌండేషన్

★ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావన్

జహీరాబాద్ జూలై 19(ప్రజాజ్యోతి న్యూస్) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజక వర్గం కోహీర్ మండలం చింతల గట్టు గ్రామ పంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటగా పూలమాల వేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి చర్చికి వెళ్లి దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లిఅనుగ్రహం పొందడం జరిగింది మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన ఓ అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తుందని ఈ సందర్భంగా తన తల్లి శాంతమ్మ జ్ఞాపకం చేసుకున్నారు. మనం ఎవరికీ ఏది ఇస్తామో తిరిగి అదే మనకు వస్తుందని కన్నతల్లి ఆశయం నెరవేర్చడంలో నిజమైన విజయం ఉందని చింతల గట్టు గ్రామపంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. దానం చేసే చేతులే సమాజానికి నిజమైన సంపదని పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిస్వార్థమైన సేవ ప్రేమికుడి గా మీ ముందుకు ఈ చిరుకానుకలు తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యం లో గ్రామంలో కడు పేద



కుటుంబాలకు నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ రోజువారి అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పుల దరువులతో ఆటపాటలతో గ్రామంలో ఉన్న అన్ని కులాలను ఏకం చేస్తూ ఆహ్లాద కరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ ఉప సర్పంచ్ ఖలీల్ భాషా, వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు, బీమ్ ఆర్మీ టీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ ని సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# ఎస్ఐఆర్ గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకోవాలి

★ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 19: ఓటరు నమోదు, సవరణల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమం గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ప్రతి ఓటర్ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ స్థాయి ఏజెంట్లకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్, నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహ్మద్ ఫహీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి బూత్ స్థాయి ఏజెంట్ తమ పరిధిలోని గ్రామాల్లో పర్యటించి అర్హులైన ప్రతి ఓటరితో ఎస్ఐఆర్ ఫారాలను పూర్తిగా నింపించాలని సూచించారు. ఉపాధి, విద్య తదితర కారణాలతో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను కూడా సంప్రదించి, ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను వివరించి వారి నమోదు ప్రక్రియ పూర్తి



చేయాలని కోరారు. రాబోయే పది రోజుల పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు పూర్తిస్థాయిలో ఎస్ఐఆర్ కార్యక్రమంపైనే దృష్టి సారించి, నియోజకవర్గంలో వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ మహ్మద్ ఫహీం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటరు నమోదు అత్యంత కీలకమైన ప్రక్రియ అని, బూత్ స్థాయి ఏజెంట్లు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు నమోదు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్,



జహీరాబాద్ పార్లమెంట్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ పాటిల్, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, కౌన్సిలర్లు షారుక్ ఖాన్, మహేష్ చౌహాన్, కోఆప్షన్ సభ్యులు ముంతాజ్, మొహీద్, మాజీ మండల అధ్యక్షులు తహేర్ అలీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, బూత్ స్థాయి ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

జహీరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి న్యూస్) మొగుడంపల్లి మండలం ఔరంగ్ నగర్ గ్రామ సర్పంచ్ జవీద్ పటేల్, ఉప సర్పంచ్ శేఖర్, వార్డ్ మెంబర్ లు అల్తాఫ్ ,దేవప్ప, విఠల్ , మల్లప్ప ఢ నాయకులు ఎండి.హుస్సేన్ ఖాన్ ఎండి.ముల్తాన్, ఎండి. హనీఫ్ఫముద్దీన్ ,ఒగ్గు అంజయ్య ఎ.బక్కా రెడ్డి ఎండి.అజీజ్, ఎండి. జాకీర్ పటేల్, ఎండి.మియా పటేల్, ఎండి. జావేద్ పటేల్, జి. నహీమ్ రెడ్డి, ఎండి. మొహసీన్, ఎండి. రఫీయుద్దీన్, ఎండి. మహబూబ్ ఖాన్, ఎండి. సత్తార్ కాంద్జీ, ఎండి. మల్లప్ప, ఎండి. మస్తాన్ తిలోర్ సుమారుగా 150 మంది గ్రామస్థులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి గులాబీ కండువలతో స్వాగతం పలికిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హామీల అమలులో వైఫల్యం:లిలి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, మాయమాట లను నమ్మి ప్రజలు ఓటేశారని, కానీ అధికారం లోకి వచ్చాక ఆ హామీలను గాలికొదిలేసి ప్రజలను పూర్తిగా వంచించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు మంగళం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అండగా నిలిచిన రైతుబంధు, దళితబంధు, కేసీఆర్ కిట్ వంటి అనేక అద్భుతమైన



సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి, పేద ప్రజల పొట్ట కొడుతోందని ఆరోపించారు. రైతాంగానికి తీవ్ర అన్యాయం రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తూ, సాగు నీరు, ఉచిత విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తూ రైతాంగాన్ని కాంగ్రెస్ సర్కార్ రోడ్డున పడేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి కుంటుపడింది. గ్రామాల్లో ప్రగతి చక్రాలు పూర్తిగా నిలిచిపోయాయని, స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకుండా సర్పంచులను, స్థానిక నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, రాబోయే రోజుల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే మాణిక్ రావు హెచ్చరించారు. ఈ అన్యాయాలపై పోరాడేందుకే





నాయకులు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, సురేష్, ఈశ్వర్ రెడ్డి, సంజీవ్ పవార్, తిమోతి, సిద్ధప్ప, దేవిదాస్ జాదవ్, నాగిశేట్టి, ఈశ్వర్, అంజన్న, సంజు రాథోడ్ రాంశెట్టి, లింబాజీ, పండు రంగ రెడ్డి, చందర్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై నిర్లక్ష్యం

★ ఇందిరమ్మ ఇండ్ల ఫోటోలు తీయకపోవడంతో ఇబ్బందులు
★ గ్రామానికి రాని పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తుల ఆగ్రహం

కొండాపూర్ ప్రజాజ్యోతి కొండాపూర్ మండలానికి మారుమూల గ్రామమైన మన్సాన్పల్లి గ్రామానికి పంచాయతీ కార్యదర్శి తరచూ రాకపోవడం, సమయపాలన పాటించకపోవడం, గ్రామ సమస్యలను పట్టించుకోకపోవడంతో పంచాయతీ కార్యదర్శిపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి నిర్వహణ, డ్రైనేజీ సమస్యలు, పన్నుల రికార్డులు, ధ్రువపత్రాలకు సంబంధించిన దరఖాస్తులు వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి వేచి చూసినా కార్యదర్శి రాకపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నట్లు తెలిపారు.గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా, ప్రజల ఫిర్యాదులను




పట్టించుకోకపోవడం వల్ల అభివృద్ధి పనులు కూడా ఆలస్యమవుతున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి విధుల నిర్వహణపై విచారణ చేపట్టి, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రహదారి నిధులపై వట్‌పల్లిలో కాంగ్రెస్ సంబరాలు

★ మంత్రి దామోదర్ రాజనర్సింహకు పాలాభిషేకంతో కృతజ్ఞతలు
★ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని నాయకుల విజ్ఞప్తి



అందోల్ జూలై19, (ప్రజాజ్యోతి): ఆందోల్ నియోజకవర్గంలో కీలక రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావడంపై వట్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అల్లాదుర్గ్--మెటల్‌కుంట, జోగిపేట--వట్‌పల్లి, భూత్కూర్--వట్‌పల్లి రహదారుల అభివృద్ధికి భారీ నిధులు మంజూరు కావడం మండల అభివృద్ధిలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. ఈ రహదారులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య రంగాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.మంత్రి దామోదర రాజనర్సింహ నాయకత్వంలో ఆందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా మరిన్ని మౌలిక వసతుల ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విశ్వాస్, మాజీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కాచూర్ రావు, మాజీ ఎంపీపీ విఠల్, సర్పంచ్ రవీందర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్‌రావు, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు ఖాజా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబర్‌రావు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, సోషల్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో
## ఉచితంగా చెత్త సేకరణ చేపట్టాలి

★ ప్రైవేటు వ్యక్తుల ద్వారా చెత్త సేకరణతో వాగ్వివాదాలు
★ రోడ్డు పక్కన చెత్తను వేస్తున్న నివాసితులు
★ మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే చెత్త సేకరించాలి
★ డిమాండ్ సాధనకు పార్టీలకతీతంగా మద్దతునివ్వాలి
★ 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్



జహీరాబాద్, జూలై 19 (ప్రజా జ్యోతి న్యూస్) మున్సిపాలిటీ పరిధిలోని నివాస గృహాల నుంచి ఉచితంగా చెత్తను సేకరించాలని 36 వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల చేతిలో చెత్త సేకరణ వ్యవస్థ ఉందన్నారు. ఇది అనేక వివాదాలకు దారి తీస్తోందన్నారు. చెత్త సేకరణ వాహన నిర్వాహకులు ప్రజల నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. డబ్బులు ఇవ్వని ప్రజలకు కనీస మర్యాద ఇవ్వడం లేదన్నారు. దాని వల్ల తరచూ వాగ్వివాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. డబ్బులు ఇవ్వని వారి నుంచి చెత్త సేకరించకపోవడంతో సదరు నివాసి తులు రోడ్డుపైన, మురుగునీటి కాలువల్లో చెత్తను పడేస్తున్నారని పేర్కొన్నారు. దాని వల్ల పారిశుధ్య సమస్య ఏర్పడుతోందని వివరించారు. పరిసరాల్లో అపరిశుభ్ర వాతా వరణం కారణంగా దోమలు బెడద పెరుగు తోందన్నారు. దుర్వాసన వ్యాప్తి చెందే దుస్థితి ఏర్పడుతోందన్నారు. తద్వారా ప్రజలు అనారోగ్యా నికి గురవుతున్నారని చెప్పారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లిస్తున్నప్పటికీ వారికి ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం లో మున్సిపల్ అధికారులు విఫలమవ్వడం బాధాకర మన్నారు. వివిధ మార్గాల్లో మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుతున్నా కూడా చెత్తపై పైసలు వసూలు చేయడం సరికాదని అభిప్రాయ పడ్డారు. వెంటనే ప్రైవేటు వ్యక్తులను చెత్త సేకరణ విభాగం నుంచి తొలగించి.. మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే ఉచితంగా చెత్తసేకరణ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ స్ఫూర్తిని కాపాడాలన్నారు. డిమాండ్ సాధనకు పార్టీలకు అతీతంగా నాయకులంతా సహకరించాలని ప్రజారోగ్య బాధ్యతకు, స్వచ్ఛ జహీరాబాద్ స్ఫూర్తికి బలాన్ని చేకూర్చాలని అప్పం శ్రావణ్ కుమార్ విన్నవించారు.

# గులాబీల దొంగ యాత్ర

● ఉనికిని కాపాడుకునేందుకు హరీష్ రావు రాజకీయాలు
● 10 సంవత్సరాలు దోచుకుతున్నది చాలదా ● ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్



**చిన్నకోదూరు, జులై 19,(ప్రజాజ్యోతి):-** రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ లీడర్లు దొంగయాత్ర చేపట్టారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ విమర్శించారు. ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయి ఏమీ పాలుపోక అధికార పార్టీ కాంగ్రెస్ పై, సీఎం రేవంత్ రెడ్డి పై అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. రైతుల ఉసురు తగిలేది కాంగ్రెస్ పార్టీకో, ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికో కాదు ప్రాజెక్టుల పేరు మీద అక్రమంగా డబ్బులు సంపాదించిన హరీష్ రావుకు తగులుతుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టుల రైతులకు రెండు విధాలుగా పరిహారం అందించి అన్నదాతలను మోసం చేసిన హరీష్ రావు రైతుల పట్ల ప్రేమ ప్రదర్శించడం సిగ్గుచేటన్నారు. రాజకీయంగా రాబోయే రోజుల్లో ఉనికిని కాపాడుకునేందుకు ఒక్కొక్కరికి డబ్బులు ఇచ్చి యాత్ర చేపట్టిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. మరోమారు ఇష్టారీతిన కాంగ్రెస్ ప్రభుత్వం పై, సీఎం రేవంత్ రెడ్డి పై నోరుజారితే ఊరుకునేది లేదన్నారు. హరీష్ రావుకు దమ్ముంటే నిజమైన రైతులతో మేడిగడ్డ నుండి రంగనాయక సాగర్ వరకు పాదయాత్ర నిర్వహించి మీరు కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టును రైతులకు కళ్ళకు కట్టినట్టుగా చూపించాలన్నారు. అధికారం కోసం అన్నదాతలను అడ్డం పెట్టుకొని అబద్ధాలు ఆడిన హరీష్ రావు రంగనాయక సాగర్ సాక్షిగా ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

● దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
● తొగుట మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం





**తొగుట, జులై 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండలంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఆదివారం సర్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది రాజు తో కలిసి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సర్ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ముందుందని, వంద శాతం సర్ ప్రక్రియను పూర్తి చేయడమే లక్ష్యంగా పార్టీ నియమించిన బిఎల్ఏ లు పని చేయాలని, ఈ నెల 30 లోపు పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేసి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మండలానికి సంబంధించిన రోజు వారి వివరాలు అందజేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, పార్టీ నాయకత్వం సూచించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ కూచి మహిపాల్ రెడ్డి, బిఎల్ఏ కో ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచ్ లు, రాంపురం రమేష్, లచ్చొల్ల రవీందర్, గొడుగు జయమ్మ నర్సింలు, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర్, ఉప సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్‌లో పది, ఇంటర్ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభం

● వెంకట్రావుపేట పాఠశాల హెచ్ ఏం నయీమా కౌసర్

**తొగుట, జులై 19 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ ఇంటర్ కోర్సులలో సర్టిఫికేట్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని వెంకట్రావుపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నయీమా కౌసర్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ ఒక సంవత్సరం కోర్సు తో ఉండే సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేసుకొన్న వారికి పై చదువులకు గాని, ప్రభుత్వ ఉద్యోగాలకు గానీ, ప్రమోషన్లకు గాని అర్హత కలిగి ఉంటుందన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో పదవ తరగతితో పాటు ఇంటర్ కోర్సులలో సీఈసీ, హెచ్ఈసీ, ఎంపీసీ, ఎంఈసి, బైపీసీ గ్రూపులలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, పదవతరగతి లో చేరడానికి ఆగస్టు 31, 2026 నాటికి పద్నాలుగు సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని, ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్, కుల ధృవీకరణ, ఆధార్ కార్డు ల జిరాక్స్ కాపీలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో రెండు సెట్ల జిరాక్స్ కాపీలు ఇవ్వాలని, ఇంటర్ కోర్సులలో చేరాలనుకొనే వారు ఆగస్టు 31, 2026 నాటికి పదిహేను సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని, పదవ తరగతి మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, లేటెస్ట్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో రెండు సెట్ల జిరాక్స్ కాపీలను ఇవ్వాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు పాఠశాలకు వచ్చి పూర్తి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

# పాఠశాల విద్యను మెరుగుపరచడమే రోటరీ 3150 లక్ష్యం

● సమాజంలో మార్పు కోసం రోటరీ కృషి, జిల్లా ఉదయ్ సుదీర్ పిలాని
● రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సాయి రెడ్డి ప్రమాణ స్వీకారం





**ములుగు,జూలై19(ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంతాలలో పాఠశాల విద్యను మెరుగుపరచడమే లక్ష్యంగా 3150 రోటరీ కృషి చేస్తుందని,దీనికి తోడు సమాజ మార్పు కోసం ఎల్లప్పుడూ ముందుంటుందని అంతర్జాతీయ రోటరీ 3150 జిల్లా గవర్నర్ పేర్కొన్నారు.శనివారం రాత్రి మండల కేంద్రమైన ములుగు లోని కేఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ 2026-27 సంవత్సర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయ్ సుదీర్ పిలాని రోటరీ క్లబ్ అధ్యక్షునిగా కొక్కొండ సాయి రెడ్డి,కార్యదర్శిగా బొల్లేపల్లి బాలకృష్ణ,కోశాధికారిగా నారెడ్ల కరుణాకర్ రెడ్డి లతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ముఖ్యంగా విద్యా వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా విద్యార్థులను ప్రోత్సహించడం కోసం యూనిఫామ్,నోట్ బుక్స్,బూట్లు,అందించడమే కాకుండా అర్హులైన విద్యార్థులందరికీ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. దీనికి తోడుగా స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఆర్వో మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ రోటరీ ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు.అనంతరం అంతర్జాతీయ రోటరీ 3150 జిల్లా గవర్నర్ ఉదయ సుదీర్ ఫిలానిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కొండల్ రెడ్డి,క్లబ్ చైర్మన్లు చంటి,కరుణాకర్ రెడ్డి,జగదీశ్వర్ చాప్టర్ అధ్యక్ష కార్యదర్శులు మురళీధర్ రెడ్డి,డాక్టర్ పురుషోత్తం, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ మాజీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, నరసింహారెడ్డి, సందు గారి నరసింహారెడ్డి, బాపురెడ్డి, బాబు గౌడ్, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ సభ్యులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో 'జంగర్ ఎక్స్‌ప్రెస్' ఫుడ్ డెలివరీ యాప్

● ఎమ్మెల్యే హరీష్‌రావు చేతుల మీదుగా షురూ



**సిద్ధిపేట, జూలై 19(ప్రజాజ్యోతి):-** సిద్ధిపేటలో స్థానిక వినియోగదారులకు వేగవంతమైన, నాణ్యమైన ఆహార సేవలు అందించాలనే లక్ష్యంతో రూపొందించిన 'జంగర్ ఎక్స్‌ప్రెస్' ఫుడ్ డెలివరీ యాప్‌ను సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, సిద్ధిపేటలో ఫుడ్ డెలివరీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. స్థానిక హోటళ్లు, రెస్టారెంట్లకు ఈ యాప్ ద్వారా మరింత వ్యాపార అవకాశాలు లభిస్తాయని, ప్రజలకు ఇంటి వద్దకే నాణ్యమైన ఆహారం సులభంగా చేరుతుందని పేర్కొన్నారు.అలాగే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇలాంటి స్టార్టప్‌లు ముందుకు రావడం సంతోషకరమన్నారు. సిద్ధిపేట ప్రజలందరూ 'జంగర్ ఎక్స్‌ప్రెస్' యాప్‌ను వినియోగించుకుని స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించాలని కోరారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యాప్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగాలు ఇవ్వనోళ్లు.. నిరుద్యోగుల గురించి మాట్లాడటమా..?

● మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**నంగునూరు,జూలై 19(ప్రజాజ్యోతి):-** ఉద్యోగాలు ఇయ్యనోళ్లు నిరుద్యోగుల గురించి మాట్లాడం విడ్డురంగా ఉందని నంగునూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. ఆదివారం నంగునూర్ లో విలేకరుల తో మాట్లాడుతూ కేటీర్ అనే ఓ తోడేలు ఇవాళమేక తోలు కప్పుకొని మాట్లాడుతే నమ్మేవాళ్ళు లేరన్నారు. గత ప్రభుత్వం లో నోటిఫికేషన్లు ఇచ్చి ప్రశ్న పత్రాలను జిరాక్స్ సెంటర్లలో పల్లీ బఠాణీల మాదిరిగా అమ్ముకుని వందలాది కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. తప్పితే.. ఆ పరీక్షలు పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలనే ఆలోచన నీ కుటుంబానికి వచ్చిందా అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ఏలుబడిలో తెలంగాణా నిరుద్యోగుల, ఉద్యోగ నియామకాల గురించి ఒక్క రోజైనా ఆలోచించారా..? వారిని అసలు మనుషుల్లా చూశారా..? మానవీయ కోణంలో చూశారా..?" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆనాడు కవితను, వినోద్‌ను ప్రజలు తిరస్కరిస్తే వెంటనే ఉద్యోగాలు ఇచ్చారని, కానీ, తెలంగాణ బిడ్డల గురించి ఒక్కనాడైనా ఆలోచించారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే దాదాపు డెబ్బై వేల ఉద్యోగాలిచ్చిందని గుర్తు చేశారు.ప్రజాపాలన ప్రభుత్వం నిరుద్యోగుల తల్లిదండ్రుల సాక్షిగా వారందరికీ నియామక పత్రాలిచ్చామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డంకులన్నీ తొలగించి గ్రూప్-1 నిర్వహించామని పేర్కొన్నారు. ఇప్పుడు కెసిఆర్ కుటుంబన్ని నమ్మే పరిస్థితులు తెలంగాణాలో లేవని, చిల్లర రాజకీయం బంద్ చేసుకోవాలన్నారు.

## సింహ గర్జన యూత్ అధ్యక్షునిగా లింగాల సదానంద రెడ్డి



**మిరుదొడ్డి, జూలై 19, (ప్రజాజ్యోతి):** మిరుదొడ్డి మండల కేంద్రంలోని సింహ గర్జన యూత్ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షునిగా లింగాల సదానంద రెడ్డి ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శులుగా ఎలుముల సుధాకర్, సుతారి ఆంజనేయులు, కోశాధికారులుగా సాన కవిరాజ్, నంద్యాల శివారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా భాను, అంజి, రమేష్, హరీష్, సహాయ కార్యదర్శులుగా శ్రీమన్, వికాస్, అన్నదాన ప్రముఖ్‌గా బెక్కంటి నరేష్, పూజా ప్రముఖులుగా అను సృజన్, ధ్రువనేష్‌ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా పలువురు యువకులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లింగాల సదానంద రెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్న యూత్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని పేర్కొన్నారు. రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను గత సంవత్సరాల కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఉత్సవాలను విజయవంతం చేయడంలో ప్రతి సభ్యుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహ గర్జన యూత్ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# నివురుగప్పిన నిప్పు

● మరోసారి బయటపడిన అసంతృప్తి
● మా పై ఇతరుల పెత్తనం ఏంటంటూ గుస్సా..?
● రైతు యాత్రలో మరోసారి బట్టబయలు

**చిన్నకోదూరు, జూలై19, (ప్రజాజ్యోతి):-** మండల బీఆర్ ఎస్ నాయకుల్లో అంతర్గతంగా ఉన్న అసంతృప్తి మరోసారి బయట పడింది. అసంతృప్తి సెగలు ఎప్పటి నుండో ఉన్నప్పటికీ సమయం , సందర్భం వచ్చిన ప్రతిసారి లోలోన మదనపడటం, పోనిలో ఎందుకొచ్చిన కయ్యం అనే భావనలో ఉన్నప్పటికీ ఆదివారం నాడు మండల బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పాదయాత్రలో నాయకులంతా మరోమారు బహిర్గతమయ్యింది. ఇందుకు కారణం లేకపోలేదు... ఎప్పటి నుండో మండలం పై మరో మండలానికి చెందిన వారికి పెత్తనం ఇస్తుండటమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది. చిన్నకోదూరు మండల బీఆర్ఎస్ పార్టీలో హేమాహేమీలు ఉన్నప్పటికీ ప్రతిసారి బాధ్యతలను ఇతర ప్రాంతాలకు చెందిన వారికి ఇస్తుండటాన్ని స్థానిక నాయకులు ఎప్పటి నుండో వ్యతిరేకిస్తున్నప్పటికి ఒకరిద్దరు బడా నాయకులు సముదాయిస్తూ పార్టీ పరువు కాపాడుతున్నట్లు తెలుస్తోంది.ఏదీ ఏమైనా చిన్నకోదూరు మండలం పై ఇతర ప్రాంతాల నాయకుల పెత్తనాన్ని సహించని పరిస్థితి మరింత జఠిలంగా మారకముందే దిద్దుబాటు చర్యలు చెప్పకపోతే
బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగలడం ఖాయంగా కనిపిస్తోంది.

**రైతు పాదయాత్రలో బహిర్గతం..**

పంటపొలాలకు కాళేశ్వరం ద్వారా సాగునీటిని వదలకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న రైతు మహా పాదయాత్రలో చిన్నకోదూరు మండల పార్టీలో అంతర్గత అసంతృప్తి బయటపడింది. మండలానికి సంబంధించి స్థానిక నాయకులు, భారీ ఎత్తున జన సమీకరణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తుంటే సిద్దిపేట తో పాటు ఇతర ప్రాంతాల నాయకులు వచ్చి కార్యక్రమంలో గొప్పలకు పోవటంతో పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఏ కార్యక్రమం చేపట్టినా అందుకు సంబంధించి ఫ్లెక్సీల ఏర్పాటు, గ్రామ గ్రామాన జనాన్ని సమీకరించి అన్ని పనులు చేస్తే చివరికి మేమే అన్ని అంటూ సిద్దిపేట లీడర్లు వచ్చి ఫోటోలకు ఫోజులివ్వటంతో ప్రశంసలు మాత్రం ఇతర ప్రాంతాల నాయకులకే దక్కుతున్నాయంటూ స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక నాయకత్వాన్ని పక్కన పెట్టి ప్రతి కార్యక్రమంలో బయటి నాయకులకు పెత్తనం ఇవ్వటం ఎందంటూ కరుడుగట్టిన గులాబీ కార్యకర్త ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు.

**బలోపేతం బాధ్యత మాది.. క్రెడిట్ ఇతరులకు..**

స్థానికంగా పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తున్న నాయకులకు తగిన గుర్తింపు లేకపోవడంతో పాటు ప్రతి కార్యక్రమంలో ఇతర మండలాల నాయకుల జోక్యం పెరగడంతో గులాబీ కార్యకర్తల్లో నిరుత్సాహం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. అధికారంలో ఉన్నా లేకున్నా ఏ కార్యక్రమం అయినా స్థానిక నాయకత్వానికే ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటది. కానీ చిన్నకోదూరు మండలంలో మాత్రం పదేపదే ఇతరుల పెత్తనం పునరావృతం కావడంతో కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నా నిజం బహిర్గత రహస్యమే. మండలానికి సంబంధించి పక్క మండలాల నాయకులకు ప్రతి కార్యక్రమం అప్పగించటం, పై పెచ్చు ఇతరుల పెత్తనం అన్నిట్లో కొనసాగటంతో పార్టీ కొన్ని సందర్భాల్లో పార్టీ ఇబ్బంది కర పరిస్థితి ఎదుర్కొంటున్నది మాత్రం ముమ్మాటికి వాస్తవమే అని చెప్పక తప్పదు.

**సర్పంచ్ ఎన్నికల్లో ఇదే తంతు..**

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనూ అనుకున్న స్థాయిలో అనుకూల ఫలితాలు రాకపోవడానికి ఇతరుల పెత్తనమే కారణం అని బహిరంగ విమర్శలున్నాయి.మండలంలో అత్యంత బలంగా బీఆర్ఎస్ పార్టీ ఉన్నప్పటికీ సర్పంచ్ ఎన్నికల్లో పలు స్థానాల్లో ఓడిపోవడానికి మండల నాయకులు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇంఛార్జీలు ఉండటమే కారణమని తెలుస్తోంది. ఇంచార్జి లు వచ్చిన వారు తమకు అనుకూలంగా ఉన్నవారికి టిక్కెట్టు ఇచ్చారు తప్పితే గెలుపు గుర్రాలకు అవకాశం ఇవ్వకపోగా, స్థానిక నాయకుల అభిప్రాయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైనా మండలంలో జరిగే కార్యక్రమాలను స్థానిక నాయకత్వానికి ఇస్తే తప్ప బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం చాటడం అసాధ్యం అన్న భావన వ్యక్తమవుతోంది.

# యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

● పోటీ పరీక్షల విద్యార్థులకు ఉచిత మెటీరియల్ ● పూరెళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్



**హుస్నాబాద్, జూలై 19(ప్రజాజ్యోతి):-** హుస్నాబాద్ నియోజకవర్గ యువతకు ఉపాధి కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని (టి ఆర్ ఎస్) తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి పూరెళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత తన పై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఆమెకు, పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌చార్జిగా నియమితులైన అనంతరం ఆయన తొలిసారిగా నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కోహెడ మండలంలో నిర్వహించిన పార్టీ జెండా పండుగలో పాల్గొని, అనంతరం హుస్నాబాద్ పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించడానికి ముందే నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పార్టీ గద్దెల నిర్మాణం పూర్తి చేసి, విజయవంతంగా జెండా ఆవిష్కరణలు నిర్వహించినట్లు చెప్పారు. బీటెక్, ఎంటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక ఈ-మెయిల్, హెల్ప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామని, వారి బయోడేటాలను సేకరించి ప్రముఖ కంపెనీలతో అనుసంధానం చేస్తూ జాబ్ మేళాలు నిర్వహిస్తామని ప్రకటించారు. అదేవిధంగా, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు హైదరాబాద్ స్థాయి నాణ్యమైన అధ్యయన సామగ్రిని (స్టడీ మెటీరియల్) తన సొంత ఖర్చులతో అందజేస్తానని భరోసా ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల పై నమోదైన క్రిమినల్ కేసుల విషయంలో బాధితులకు అండగా ఉంటామని, హైకోర్టు ద్వారా వారికి ఉపశమనం కలిగించేందుకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షాభావ పరిస్థితులతోనే ఇలా ఉంది

– అధైర పడొద్దు రైతుకు ధైర్యం చెప్పిన అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడిగె జంగం వెంకటేష్





**తాండూరు జులై 19 ప్రజా జ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వర్షాభావ పరిస్థితులతోనే రైతులు వేసిన పంటలు మొలుకల దశ లోనే ఎండు ముఖం పట్టా యని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కార్యదర్శి బుడగ జంగం వెంక టేష్ రైతులకు గుర్తు చేశారు. ఆదివారం రోజు మండల శివారు లోని రైతు నర్సప్ప పొలాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతును భుజం తట్టి మాట్లాడుతూ ఏ మాత్రం అధైర్య పడొద్దని ఇది కేవలం ఒక విపత్కర కాలం మాత్రమేనని గుర్తు చేశారు. ఈ ఖరీఫ్ నుండి వర్షాలు తక్కువ మోతదులో కురుస్తాయని ముం దుగానే వ్యవసాయ శాఖ హెచ్చరికలు చేసిందని గుర్తు చేశారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులు పంటలు పండించాలనే ఒక్క కళ అందరికీ ఉన్నప్పటికీ ఈ ఏడాదిలో వచ్చిన అనుకోని పరిస్థితులతో మాత్రమే ఇలా జరుగుతుందన్నారు. వర్షాలు పుష్కలంగా కురిస్తే రైతులకు ఇలాంటి బాధలు ఉండేవి కాదని భరోసా కల్పించారు . వాతావరణ శాఖ హెచ్చరికలు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించడంతో రైతులు ఏమాత్రం నష్టపోరనేది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భూమిని నమ్ముకున్న రైతులు పెట్టుబడి పెట్టాము కదా అంటూ ఏ మాత్రం అధైర్య పడకుండా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్క నాగరాజ్ నియామకం



**బాలానగర్, జూలై 19 (ప్రజా జ్యోతి) :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ ప్రాంతానికి చెందిన కర్కనాగరాజ్ అధికారికంగా నియమితులయ్యారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం 30వ కోర్ కమిటీ మీటింగ్ హైదరాబాద్ లకిడికపూల్ సమాంతర కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఎస్ వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యాలయంలో ఎ.ఐ.ఎ.వై.ఎస్ జాతీయ సమన్వయకర్త ఎస్. వరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్ సమక్షంలో కర్కనాగరాజు కు అందజేశారు. ఈ సందర్భంగా కర్క నాగరాజ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి 25 సంవత్సరాల నుండి తను చేస్తున్న సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతను అప్పగించిన ఎ.ఐ.ఎ.వై.ఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షుడిగా గ్రేటర్ కన్వీనర్ గా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న తనకు రాష్ట్ర స్థాయి పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లో మరింత విస్తృతంగా చాటుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేయడానికి సంపూర్ణ అంకితభావంతో, నిబద్ధతతో పనిచేస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎ.ఐ.ఎ.వై.ఎస్ నాయకులు, సభ్యులు, శ్రేయోభిలా షులు, అభిమానులు కర్క నాగరాజ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన తన నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం (ఎ.ఐ.ఎ.వై.ఎస్ ) గ్రేటర్ హైదరాబాద్ కమిటీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర కార్యాలయం, రెడ్ హిల్స్‌లో నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో గ్రేటర్ హైదరాబాద్‌ను హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు విభాగాలుగా విభజించి, ఆయా ప్రాంతా లకు అధ్యక్షులను నియమించి పూర్తి స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలతో 50 సంవత్సరాల స్వర్ణోత్సవం (గోల్డెన్ జూబ్లీ) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, భారీ బహిరంగ సభను నిర్వహించాలని సమావేశం లో తీర్మానించారు. యువజన సంఘానికి విశేష సేవలు అందించిన సీనియర్ దళిత నాయకులను ఆ సభలో ఘనంగా సన్మానించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా యువజన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణ యించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు దుప్పాడ అప్పలరాజు, దాసరి ప్రభు, మంజుల, శాతరి వినయ్ కుమార్, వడ్డే నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను

కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్




**కూకట్ పల్లి, జూలై 19 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ని ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నివాసితులు ఆదివారం శ్రీ హిమదుర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల నిర్వహించిన బైలాస్ కమిటీ సమావేశంలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బండి రమేష్ అందించిన అమూల్యమైన సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమకు మార్గదర్శకత్వం వహిస్తూ, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ "నేను కేవలం ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఆంజనేయ నగర్ కాలనీ నివాసుడిగా కూడా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను. కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో మీతో కలిసి పనిచేస్తూ, మీకు నిరంతరం తోడుగా నిలుస్తాను" అని హామీ ఇచ్చారు. బండి రమేష్ హామీపై కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, గంట సుబ్బారావు, రామానుజన్ రెడ్డి, ధర్మారావు, ప్రతాప్, హనుమాన్, శ్రీనివాస్, శ్యామ్, చక్రధర్, సుబ్బు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం జీవన్గిలో కప్ప కావడి ప్రారంభం

– ఎల్లమ్మ లంద గుడిలో ప్రత్యేక పూజలు – రామోజీ రామ జానపద పాటలతో మహిళలు ప్రార్థనలు



**బషీరాబాద్ జులై 19 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామ మహిళలు ఆదివారం సాంప్రదాయ బద్ధంగా కప్ప కావడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని లంద ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ ప్రకారం రోకలికి కప్పను యాప కొమ్మలు కట్టి చిన్నారులు అటు సైడ్ ఒక్కరు ఇటు సైడ్ ఒకరు పట్టుకొని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కప్ప కావడి గ్రామమంతా ఊరేగిస్తూ మహిళలు సాంప్రదాయ జానపద గీతాలు అలపించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు రామోజీరామ ప్రత్యేకంగా పాడిన జానపద పాటలు కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆకర్షణయంగా నిలిచాయి. మహిళలు అలపించిన పాటల్లో.. పంటలు వేసిరి... రామోజీ రామ..సదులే కట్టిరే... రామోజీ రామ.. సంకల పెట్టిరే... రామోజీ రామ.. అంటూ వర్ష దేవుడిని వేడుకుంటూ గ్రామ వీధులలో భక్తిశ్రద్ధలతో కప్ప కావడి నిర్వహించారు. గ్రామంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని రైతులు కష్టాలు తొలగాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళలు కొనిగేరి నర్సమ్మ,పోతురాజు శాంతమ్మ భీమమ్మ, తోట మాణిక్యమ్మ, కొనిగేరి రాములమ్మ, వెంకటమ్మ లాలమ్మ, బాలమ్మ, సమ్మమ్మ, కిష్టమ్మ, మొగులమ్మ, రాములమ్.

# ఘనంగా సిత్లా పండుగ

– ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి గిరిజన సంస్కృతి....
– బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్
– వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం





**బొంరాస్ పేట్, జులై 19 ప్రజా జ్యోతి :** మండలంలో వివిధ తండాల్లో సిత్ల పండుగ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు నెహ్రూ నాయక్ మాట్లాడుతూ మండలంలోని బోట్లవాని తండా, బపల్లి తండా, దేవుల నాయక్ తండా, లోతు కుంట తండా, సూర్య నాయక్ తండా, మరియూ వివిధ తండాలో సిత్ల పండుగను ఘనంగా నిర్వహించారు, భారతదేశంలో భిన్న సంస్కృతిలో బంజర సంస్కృతి ఒకటి వారి యొక్క కట్టు బొట్టు వేషధారణ వస్త్రధారణ భాష ప్రత్యేకమైనది ఈ దేశంలో ప్రకృతిని పూజించే ఏకైక జాతి గిరిజన జాతి పాడి పశువులను నమ్ముకుని అడవి తల్లిని నమ్ముకొని అడవిని చదివిన చేసి అందులో జీవనం కొనసాగించి అడవిని కాపాడుతూ పశుసంపద వ్యవసాయాన్ని వృత్తిగా చేసుకొని బతికే గిరిజనులు బంజారా ఆరాధ్య దైవం సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగానే ఈ శీతల పండుగను జరుపుకుంటారు, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గిరిజనలు, ప్రజలు సుఖసంతోషాలతో పడి పశువులు ఆరోగ్యంగా ఉండాలని, అమ్మవారికి నైవేద్యం సమర్పించి, సిరిసంపదలతో ఉండాలని చెప్పేసి సేవలాల్ మహారాజ్, మరియమ్మ మాత పూజ చేస్తురు, ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చెయ్యి ఎత్తితే గాలిలో ప్రాణాలు కలిసిపోతాయి

– కర్ర సాయంతో విద్యుత్ తీగలను పైకెత్తిన ఇంటి యజమాని
– ప్రాణాలను అరచేతులో పెట్టుకొని ఇంట్లో నివసిస్తున్నాం
– ప్రాణాలు పోయిన తర్వాత అధికారులు స్పందిస్తారా !
– ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోని విద్యుత్ అధికారులు





**బషీరాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామానికి చెందిన బొప్పలి నర్సింలు ఇంటి పైనుంచి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు. స్లాబ్ భవనం పైభాగానికి అత్యంత సమీపంగా విద్యుత్ తీగలు ఉండడంతో చెయ్యి ఎత్తితే తాకితే ప్రమాదకర పరిస్థితి ఉంది. తీగలు ఇంటి పైకి తగలకుండా ఉండేందుకు ఇంటి యజమాని కర్ర సాయంతో వాటిని పైకి ఎత్తి తాత్కాలికంగా నిర్వహించుకుంటున్నాడు. ప్రతిరోజు ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని ఇంట్లో నివసిస్తున్నామని. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో జీవిస్తున్నామని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇంటి యజమాని ఆరోపించారు ప్రాణాలు పోయిన తర్వాత అధికారులు స్పందిస్తారా అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అనుకోని ప్రమాదాలు జరగకముందే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ తీగలను సురక్షితమైన ఎత్తుకు మార్చి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఐపీజీఏ తెలంగాణ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమావేశంలో

# పలు కీలక నిర్ణయాలు

– ఉపాధ్యాయ శిక్షణలు, జాతీయ సదస్సులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ కల్పన, సభ్యత్వ విస్తరణతో పాటు సొంత భవన నిర్మాణానికి కార్యాచరణ



**రాంపల్లి,జూలై 19 (ప్రజాజ్యోతి) :** భారతీయ ఫార్మసీ పట్టభద్రుల సంఘం (ఐపీజీఏ) తెలంగాణ రాష్ట్ర శాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం కూకట్‌పల్లి బాలాజీనగర్‌లోని రాష్ట్ర శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు జి. కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై సంఘ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో ఫార్మసీ విద్య, వృత్తి, పరిశోధన, ప్రజారోగ్య సేవల అభివృద్ధికి ఐపీజీఏ మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ విస్తరణ, యువ ఫార్మసిస్టుల భాగస్వామ్యం, విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ సంస్థలు మరియు పరిశ్రమలతో సమన్వయం పెంపొందించే దిశగా కార్యవర్గం సమిష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని ఫార్మసీ విద్యా ప్రమాణాలను మరింత బలోపేతం చేయడానికి అధ్యాపకుల కోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, ఉపాధ్యాయ శిక్షణలు, నిరంతర వృత్తి విద్యా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకుల కోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో సెమినార్లు, శాస్త్రీయ సదస్సులు, కార్యశాలలు, సదస్సులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలు, పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధాన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫార్మసీ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రముఖ ఔషధ పరిశ్రమలు, ఆసుపత్రులు, పరిశోధనా సంస్థల సహకారంతో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు, ఉద్యోగ మేళాలు, క్యాంపస్ నియామక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి యువ ఫార్మసిస్టులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఐపీజీఏ సభ్యులుగా చేరేలా జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు జి. కోటేశ్వరరావు నాయకత్వంలో ఐపీజీఏ తెలంగాణ రాష్ట్ర శాఖకు శాశ్వత సొంత భవనం నిర్మించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించాలని సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. భవన నిర్మాణం కోసం అవసరమైన నిధుల సమీకరణ, సభ్యుల సహకారం, దాతల భాగస్వామ్యం, ప్రభుత్వ సహకారం పొందేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి దశలవారీ కార్యాచరణ చేపట్టాలని కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించింది. రాష్ట్ర శాఖకు సొంత భవనం నిర్మాణం సంస్థ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఫార్మసీ వృత్తి అభివృద్ధి, ప్రజారోగ్య సేవల విస్తరణ, పరిశోధనకు ప్రోత్సాహం, వృత్తి నైతిక విలువల పరిరక్షణ, ప్రభుత్వ శాఖలు, నియంత్రణ సంస్థలు మరియు విద్యాసంస్థలతో సమన్వయం పెంపొందించడంపై కూడా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జి. కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ప్రభాకర్ రెడ్డి, చి. కాశీ విశ్వనాథ్, డా. గంప విజయకుమార్, కిలారు మనోహర్, డా.పి. రాజశేఖర్, డా.జివి. రమణారెడ్డి, రామారావు తదితర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని, తెలంగాణలో ఫార్మసీ విద్య, ఫార్మసీ వృత్తి, పరిశోధన మరియు ప్రజారోగ్య సేవల అభివృద్ధికి ఐపీజీఏ రాష్ట్ర శాఖను మరింత బలోపేతం చేస్తూ సమిష్టిగా కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం శిక్షణ తరగతులు

హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్




**కొడంగల్ జులై 19 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం శిక్షణ తరగతులు శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ప్రారంభమయ్యాయని ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ శిక్షణ తరగతులు రైతు సంఘం నాయకులకు, కార్యకర్తలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. వర్షాలు లేక రైతులు తీవ్ర నష్టాల్లో కురుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణాలను పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. వర్షాలు లేక పంటలు పండే పరిస్థితులు లేనందున రైతులకు వడ్డీ లేని రుణాలు కలిపించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు బషీరాబాద్ మండలంలో విద్యుత్ అంతరాయం వినియోగదారులు సహకరించాలి



**బషీరాబాద్ జూలై 19 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని సహకరించాలని తాండూర్ విద్యుత్ శాఖ అధికారులు కోరారు. తాండూర్ సబ్ డివిజన్ పరిధిలో 220 /132 కె.వి తాండూర్ సబ్ స్టేషన్ పవర్ ట్రాన్స్ఫార్మర్ (పిటిఆర్) వార్షిక నిర్వాహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో జూలై 20 సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు తాండూర్ ఏడిఈ శంకర్ ఒక ప్రకటన తెలిపారు. ఈ సమయంలో బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉన్నందున వినియోగదారులు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి.

## శేర్లింగంపల్లి బీజేపీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248లో ఘనంగా ఓబీసీ కమిటీ ఏర్పాటు

– ఓబీసీ శక్తిని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నాయకుల పిలుపు



**కూకట్ పల్లి, జూలై 19 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ వెంకటేశ్వర్ నగర్ డివిజన్-248లో ఓబీసీ కమిటీని డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు సిహెచ్. కృష్ణ మురళి పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ఓబీసీ వర్గాలను సంఘటితం చేయడం, ప్రజలకు మరింత చేరువ కావడం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్, రాష్ట్ర ఓబీసీ నాయకుడు గోవర్ధన్ చారి, మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ యాదవ్ హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ బలోపేతంలో ఓబీసీ వర్గాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవలందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఓబీసీ నాయకుడు గోవర్ధన్ చారి మాట్లాడుతూ, ఓబీసీ సమాజ అభ్యున్నతికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆకాంక్షించారు. డివిజన్ ఓబీసీ అధ్యక్షుడు సిహెచ్. కృష్ణ మురళి పటేల్ మాట్లాడుతూ, తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి ఓబీసీ కుటుంబానికి పార్టీని చేరువ చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ వినీత్ గౌడ్, ఎం. యాదగిరి, కామరాజు యాదవ్, బీజేపీ నాయకులు ప్రశాంత్, కవిత, సంతోష్, బీజేవైఎం అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమార్, హరీష్ యాదవ్తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఓబీసీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన కమిటీ సభ్యులను నాయకులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజా సేవ, ఓబీసీ సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం మొత్తం "జై శ్రీరామ్", "జై జై శ్రీరామ్", "జై ఓబీసీ" నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది.

## వెల్జిపూర్ గ్రామంలో బి జే పి మండల కార్యవర్గ సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన మనకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ జగన్ రెడ్డి

ఇల్లంతకుంట జూలై 19 (ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వెల్జిపూర్ గ్రామంలో ఆదివారం రోజున ఇల్లంతకుంట మండల బి జే పి కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వెల్జిపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి , మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం అయ్యే దిశగా ప్రతి కార్యకర్త నడుం కట్టి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీయే అధికారంలోకి వస్తుంది



అని తెలియజేశారూ. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ పంచాయితీలను నడిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు . మండలంలోని ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడానికి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాల పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయి గౌడ్, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పండుగ లక్ష్మణ్, దూది సుధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్, కార్యదర్శి పెంటల వేణు, గూడెపూపల్లి సర్పంచ్ గూడెల్లి స్వప్న భాస్కర్, ముస్కాన్ పేట ఉపసర్పంచ్ దాసరి లావణ్య శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు ఒరేయ్ భార్గవ్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు బుట్టి మోహన్, మారవేని శ్రీశైలం, కుడుముల శ్రీహరి, గజ్జల రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి పెల్లిలో శ్రీరామ యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక

కొనరావుపేట, జూలై.19(ప్రజాజ్యోతి)
కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శ్రీరామ యువజన సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా లో కుర్తి లింగయ్య, ఉపాధ్యక్షులు తీపిరెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శి నందేడపు సాగర్, సహాయ కార్యదర్శి చింతలపల్లి సుదర్శన్ రెడ్డి, కోశాధికారి కాటిపల్లి మహేందర్ రెడ్డి, లను 78 మంది యువజన సంఘ సభ్యుల సమ్మతితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన



కార్యవర్గ సభ్యులను గ్రామ పెద్దలు యువకులు సంఘ సభ్యులు ఘనంగా అభినందించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. సంఘ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తామని అన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## సింగిల్ విండో ఛైర్మన్‌గా ఆకుల రాజేందర్‌కు అవకాశం కల్పించాలి

### మంత్రి అడ్లూరికి కాంగ్రెస్ నాయకుల వినతి

ధర్మారం,జులై 19(ప్రజా జ్యోతి న్యూస్):
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పత్తిపాక సింగిల్ విండో (పీఏసీ ఎస్) ఛైర్మన్ పదవిని స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆకుల రాజేందర్‌కు



కేటాయించాలని కోరారు.గ్రామంలో పార్టీ బలోపేతానికి, రైతుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని ఛైర్మన్ పదవి అప్పగించాలని మంత్రిని అభ్యర్థించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి వినతిని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాజేందర్,పూసల మల్లేశం,ఎదుల్ల అంజయ్య, మెన్నేని వెంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి,మాందాల హరీష్,ఎదుల్ల లక్షి రాజం, రేషవేణి స్వామి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుంగ్-పూతో శారీరక దృఢత్వం,ఆత్మ రక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయి:

ధర్మారం, జూలై19(ప్రజా జ్యోతి న్యూస్):
కుంగ్-పూ నేర్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు ఆత్మరక్షణ నైపుణ్యాలు కూడా అలవడతాయని డ్రాగన్ స్వార్డ్ కుంగ్-పూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు అన్నారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆదివారం డ్రాగన్ స్వార్డ్ కుంగ్-పూ అకాడమీ ఆధ్వర్యంలో బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ రాజమల్లు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడు కోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకు నేందుకు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతో అవసరమ



న్నారు. క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపొందించడంలో కుంగ్-పూ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.అనంతరం అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన 40 మంది విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులు, ప్రతిభా సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కుంగ్-పూ విన్యాసాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్-పూ అకాడమీ జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ లింగంపల్లి రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభమైన లక్ష్ ఫౌండేషన్ హాస్పిటల్

కరీంనగర్ టౌన్,జూలై 19 (ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరంలోని ఆదర్శనగర్, రోడ్ నెం.1, శివాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్ ఫౌండేషన్ హాస్పిటల్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ విద్యావేత్త, సామాజిక సేవకుడు డా. మొహమ్మద్ ముస్తాక్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని "మానవ సేవే మా ధ్యేయం" అనే నినాదంతో ప్రజలకు అంకితం చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసుపత్రిలో ఔట్‌పేషెంట్ (ఓపీ) సేవలకు కేవలం రూ.50 మాత్రమే ఫీజుగా నిర్ణయించారు.
ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జనరల్ ఫిజీషియన్ సేవలు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు స్పెషలిస్ట్ వైద్యుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.
ఈ సందర్భంగా డా. మొహమ్మద్ ముస్తాక్ అలీ మాట్లాడుతూ, లాభాపేక్షతో కాకుండా ప్రజాసేవే లక్ష్యంగా ఈ ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్, కార్పొరేటర్ జమ్ము, కో-కార్పొరేటర్ ఇక్రామ్, కార్పొరేటర్ నవీన్, ముఫ్తీ సాదిక్ సాహెబ్, మొహమ్మద్ అలీ, అక్రమ్ అలీ, ఫజల్ ఉద్దీన్ బషీర్, ఫైసల్, జమాత్-ఎ-ఇస్లామీ హింద్ (జేఐహెచ్) అధ్యక్షుడు సోహైబ్, అజ్హర్ దబీర్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బా సామి సాహెబ్‌తో పాటు పలువురు ప్రముఖులు, సామాజిక సేవకులు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.లక్ష్ ఫౌండేషన్ గత అనేక సంవత్సరాలుగా ఉచిత గ్రంథాలయాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల దత్తత, రక్తదాన శిబిరాలు, ఉద్యోగ మేళాలు, విద్యా, ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో విశేష కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.



కేవలం రూ.50తో వైద్య సేవలు అందిస్తున్న లక్ష్ ఫౌండేషన్ హాస్పిటల్ కరీంనగర్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నినో సవాల్‌ను మిషన్ మోడ్‌లో ఎదుర్కొందాం..

- రైతులు, ప్రజలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం:
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కరీంనగర్ బ్యూరో,జూలై 19 (ప్రజాజ్యోతి )
ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు దిశానిర్దేశం చేశారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, విద్యుత్ సరఫరా, రైతులకు అవగాహన కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాల వారీగా అధికారులు చేపడుతున్న





చర్యలను కలెక్టర్లు వివరించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలపై కూడా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదుకాకపోవచ్చని, అందువల్ల ముందస్తు చర్యలే ప్రజలను రక్షిస్తాయని పేర్కొన్నారు.గ్రామసభలు, రైతు వేదికలు, రైతు నేస్తం కార్యక్రమాల ద్వారా గ్రామ గ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగును నేల స్వభావానికి అనుగుణంగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు.తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటి వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. వ్యవసాయ, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.
రాష్ట్రంలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.
రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లు విడుదల చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా లోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు,వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దీపిక హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్.

కరీంనగర్ కలెక్టరేట్, జులై 19 (ప్రజా జ్యోతి)
కరీంనగర్‌లోని శ్రీ దీపిక హాస్పిటల్స్, డీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా ఛైర్మన్ డా. ఆర్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం వైశ్య



కమ్యూనిటీ సభ్యుల కోసం ఉచిత జనరల్ హెల్త్ చెకప్ మరియు కంటి (రెటినా) పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 50 మంది పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. పాల్గొన్న వారికి ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ లంచ్ బ్లడ్ షుగర్ సీరమ్ క్రియాటినిన్ , కంప్లీట్ బ్లడ్ పిక్చర్, ఈసీజీ తదితర కీలక వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు.శిబిరంలో డా. ఆర్. వెంకటేశ్వర్లు, ఎం.డి., సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ మరియు డా. వై. జ్యోతి, సీనియర్ నేత్ర వైద్య నిపుణురాలు పాల్గొని ప్రతి ఒక్కరిని పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.ముఖ్యంగా మధుమేహంతో బాధప డుతున్న ఎంపిక చేసిన రోగులకు డయాబెటిక్ రెటినోపతి (రెటినా) స్క్రీనింగ్ నిర్వహించి, కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులను నియంత్రించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వినియోగించడం, నిర్దిష్ట వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. మధుమేహ రోగులు ప్రతి ఏడాది తప్పనిసరిగా రెటినా పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటి చూపును కాపాడుకోవచ్చని సూచించారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం,
వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి సమయానికి చికిత్స అందించడం లక్ష్యంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన వైశ్య కమ్యూనిటీ సభ్యులు, డీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ ప్రతినిధులు, వైద్య బృందం, సిబ్బంది మరియు నిర్వాహకులకు శ్రీ దీపిక హాస్పిటల్స్ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది

## వెల్జీపురం గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఇల్లంతకుంట జూలై 19(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, వెల్జీపురం గ్రామంలో ఆదివారం రోజు వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించరూప్రముఖ వైద్యులు డా. నేరెళ్ల వంశీధర్ గౌడ్ (MD) డా. చేపూరి కపిల్ సాయి గౌడ్ (ENT) గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యాను అభ్యసించిన వైద్యులు తమ సామాజిక బాధ్యతగా మారుమూల ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు, బీపీ & షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం అభినంద నీయమని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని వెల్జీపురంలో నిర్వహించిన వంశీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డా. నేరెళ్ల వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ తన అమ్మమ్మ గారి స్వగ్రామమైన వెల్జీపురంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్: కంకణాల శ్రావణి నరేష్ మాజీ సర్పంచులు: గుండ వెంకటేశం గౌడ్ ఓం సాయి రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్: గుండ సరోజన ముత్తయ్య గౌడ్ వార్డు సభ్యులు: బొజ్జ శ్రీనివాస్ దేశెట్టి కవిత బాబు చందర్ వేములవాడ భారతి రాజేశం చిలువేరి సంతోష్ రెడ్డి బొల్లారం ప్రసన్నకుమా అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్: ఓరెం రూప భార్గవ్ రెడ్డియువ జన సంఘ సభ్యులు: వేములవాడ శివకుమార్ వంగపల్లి నవీన్ రెడ్డి సుధాగోని నవీన్ గౌడ్ వేములవాడ రమణాచారి ఓరెం నిఖిల్ రెడ్డి సుధాగోని తదితరులు పాల్గొన్నారు

## అనంతగిరి ముత్యాల పోచమ్మను దర్శించుకున్న SS కేబుల్ కూర అంజిరెడ్డి దంపతులు

ఇల్లంతకుంట జూలై 19 (ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని అనంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మను ఆదివారం రోజు SS కేబుల్ యాజమాన్యం కూర అంజిరెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు వారికి అనంతగిరి గ్రామ ఉప సర్పంచ్ బాలకిషన్ ఆలయం డైరెక్టర్ ముత్యం గౌడ్ ఆలయ పూజారులు చెలిపూరి రాజు.చెలిపూరి సత్యం.చెలిపూరి పవన్ కూర అంజిరెడ్డి దంపతులకు స్వాగతం పలికారు అనంతరం ముత్యాల పోచమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన కూర అంజిరెడ్డి దంపతులకు శాలువాలతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా కూర అంజిరెడ్డి మాట్లాడుతూ ముత్యాల పోచమ్మ అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని పాడి పంట ప్రజలు సంతోషంగా ఉండాలని కోరారు ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ డైరెక్టర్లు గ్రామ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం..ఎండీ సాహెబ్ హుస్సేన్

వీణవంక, జూలై 19 ( ప్రజాజ్యోతి )
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కావాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని వారి పక్షాన నిలబడటంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఐక్యతతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, రైతులకు



మద్దతు, వ్యవసాయానికి ప్రోత్సాహం, విద్యా–ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడని, రైతుల హక్కులు, యువత ఉపాధి, మహిళా సాధికారత, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఎప్పటికప్పుడు తన స్వరం వినిపిస్తున్నారని కొనియాడారు. ప్రజల ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అవుతారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విశ్వాసంతో పనిచేయాలని ఎండీ సాహెబ్ హుస్సేన్ పిలుపునిచ్చారు.

## పత్తిపాక ప్రాథమిక పాఠశాలకు మూడు కంప్యూటర్లు మంజూరు

ధర్మారం,జూలై19(ప్రజా జ్యోతి న్యూస్)
:విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ధర్మారం మండలం పత్తిపాక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యాశాఖ మూడు కంప్యూటర్లు,వాటికి అవస రమైన ఫర్నిచర్‌ను మంజూరు చేసింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మాట్లాడుతూ, కంప్యూటర్లు మరియు సంబంధిత సామగ్రి పాఠశాలకు చేరినట్లు తెలిపారు.



మారుతున్న ఆధునిక బోధనా విధానాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే కంప్యూటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను ప్రారంభిస్తామని వెల్లడించారు.పాఠశాలకు కంప్యూటర్లు మంజూరు కావడంపై గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్‌పర్సన్ ఏలేటి పద్మ, ఉపాధ్యాయులు శ్రీలత, శారద, సునిల్, అరుణశ్రీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ప్రేమ్ సాగర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మండల విద్యాధికారి ప్రభాకర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షేక్, జిల్లా విద్యాధికారిణి శారదతో పాటు రాష్ట్ర విద్యాశాఖ అధికారు లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొద్దుటూరు గ్రామంలో అంగరంగ వైభవంగా ఆషాడ మాస బోనాలు

● పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు



**చింతకాని జులై 19 ప్రజాజ్యోతి :**ఆషాడ మాసం బోనాల ప్రారంభం సందర్భంగా ఈరోజు ప్రొద్దుటూరు గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామములోని మహిళలందరూ బోనాలు ఎత్తుకొని గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపుగా బయలుదేరి ప్రొద్దుటూరు గ్రామంలోని పురాతన శివాలయం దగ్గరకు వెళ్లి పూజలు నిర్వహించి అక్కడ నుంచి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారు కొలువైయున్న ఆనంద నిలయంలో గ్రామ ప్రజలందరూ వైభవంగా ఆదిపరాశక్తి అమ్మవారికి గ్రామ మహిళలు ప్రజలందరూ బోనాలు సమర్పించారు అనంతరం అనంద నిలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి ప్రొద్దుటూరు గ్రామ పెద్దలు పెంట్యాల పుల్లయ్య గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వానలు కురవాలని పూజలు





**నేలకొండపల్లి, జూలై 19 ప్రజాజ్యోతి:** వనాలు కురవాలని పంటలు పండాలని మండల కేంద్రంలో ఆదివారం సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఆధ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..గ్రామంలో ఎలాంటి విపత్తులు రాకుండాప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని.. పాడి పంటలతో సిరిసంపదలతో ఉండాలని కోరుతూ బోడ్రాయి కి జలాబిషేకం చేశారు. మహిళలు ఆటా.,. పాటలతో సందడి చేశారు. గ్రామస్తులు పెద్ద త్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి మాట్లాడారు....వనాలు లేక ఇబ్బందులు పడుతున్న కరువు పరిస్థితులలో గ్రామానికి ఎలాంటి చెడు జరగకుండా మంచి జరగాలని శాంతి పూజలు చేయటం ఆనవాయితీ అన్నారు. అందుకే గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు చింతమళ్ల చిందు. మాదాసు సుజాత, గడ్డం చంద్రకళ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**నేలకొండపల్లి, జూలై 19 ప్రజా జ్యోతి :** వ్యవసాయ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లా నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు...వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా. వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు లో వ్యవసాయ కార్మికుల కు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల చట్టం ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిత్యవసర సరుకులు ధరలు పెరిగినందున్న వ్యవసాయ కూలీల వేతనాలు కూడ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మేకల బాబు, భూరుగుగడ్డ శ్రీను. గుంజి నాగరాజు, కందగట్ల సైదులు, మద్దెల కాళహస్తి, పామ్యేలు, తిరపతిరావు, బొడ్డ సుధాకర్, బుడిగ కృష్ణయ్య, పొటపింజర శ్రీకాంత్ గట్టిగుండ్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై మంత్రికి వినతిపత్రం

**చర్ల ,జూలై 19:(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలో నెలకొన్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆదివారం వినతిపత్రం అందజేశారు. భద్రాచలం పర్యటనకు వచ్చిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మండలంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు, భూ రికార్డుల సవరణ, పట్టాదార్ పాస్‌బుక్‌ల జారీ, భూ హక్కులకు సంబంధించిన సమస్యలు, గిరిజనులు, రైతులు ఎదుర్కొంటున్న భూ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు విజయ్ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా చర్ల మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజయ్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.



## విశ్వవాణి ప్రార్థన మందిరానికి మంచినీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్ లోయ ఉపేందర్



**చింతకాని జులై 19, ప్రజాజ్యోతి:** మండలంలోని నరసింహపురం గ్రామంలో ఉన్న విశ్వవాణి ప్రార్థన మందిరానికి ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న తాగునీటి సమస్యకు గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ శాశ్వత పరిష్కారం చూపించారు.ప్రార్థన మందిరం ప్రారంభమైనప్పటి నుంచి తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘ పెద్దలు, దైవజనులు, విశ్వాసులు ఇటీవల సర్పంచ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు .గ్రామపంచాయతీ మంచినీటి పైప్‌లైన్‌ను ప్రార్థన మందిరానికి అనుసంధానం చేయాలని నిర్ణయించి, పనులు పూర్తయ్యే వరకు స్వయంగా పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ చొరవతో తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావడంతో ప్రార్థన మందిరానికి వచ్చే విశ్వాసుల ఇబ్బందులు తొలగిపోయాయి.ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఆరాధన అనంతరం సర్పంచ్ లోయ ఉపేందర్ చేతుల మీదుగా నీటి పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవ. పి. విజయకుమార్ మాట్లాడుతూ, ప్రార్థన మందిరానికి అత్యంత అవసరమైన మంచినీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు.సంఘ పెద్దలు, దైవజనులు,విశ్వాసులు సర్పంచ్ లోయ ఉపేందర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే ప్రజాప్రతినిధుల వల్లే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## తెలుగు రాష్ట్రాలలో అందరి మనసులు గెలుచుకుంటున్న ఆకలి అందరిదీ గ్రూప్

● పేదవారికి కష్టమొస్తే నేనున్నా అని తెలియజేసేదే ఈ ఆకలి అందరిదీ గ్రూప్





**చింతకాని జులై 19 ప్రజా జ్యోతి ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలలో అందరి మన్ననాలు గెలుచుకుంటున్న ఆకలి అందరిదీ గ్రూప్ ప్రజల్లో విశిష్ట ఆదరణ పొందుతుంది.ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో వికలాంగురాలైన కంకిపాటి నాగమ్మకు జూలై నెల సహాయాన్ని అందించడం జరిగినది.ప్రతి నెల పేదవారికి తన వంతుగా సహాయం చేసే ఈ ఆకలి అందరిదీ గ్రూపుకి తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆకర్షితులై తమవంతుగా మేమున్నాం అంటూ ఈ గ్రూపులో సభ్యులుగా చేరడం విశేషం. ఈ రోజుల్లో కొంతమంది వ్యక్తులకు తల్లిదండ్రులను భారంగా భావిస్తున్న కాలంలో మేమున్నాం అంటూ కలిసికట్టుగా ఈ యొక్క గ్రూపును సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్న గ్రూపు సభ్యులందరికి ప్రజానీకం కృతజ్ఞతలు తెలియపరుస్తున్నారు. ఎంతోమంది పేదవారి ఆకలి తీరుస్తున్న ఈ గ్రూపు సభ్యులందరికీ పేదవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని సహాయం తీసుకున్న ప్రతి పేద కుటుంబం ఈ గ్రూపు సభ్యుల అందరిని ఆశీర్వదించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, కడమంచి గోపయ్య,భహటం పనిరాజు,దేశబోయిన కొండలు, మేకల వెంకటేష్,ముత్తరావు, మదన్ మోహన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో గుర్రాల చెరువు గ్రామంలో ఆషాడ బోనాలు

● బోనం ఎత్తుకున్న కాసాని పద్మ ● కౌన్సిలర్ ఉదయ జ్యోతి



**అశ్వరావుపేట జూలై 19 ప్రజా జ్యోతి** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన ఆషాడ మాస బోనాల వేడుకలు. గుర్రాల చెరువు గ్రామంలో ఘనంగా జరిగాయి. ఆషాడంలో అమ్మవారిని పూజిస్తే సుఖసంతోషాలు, వర్షాలు కురిసి పంటలు పండుతాయని భక్తుల నమ్మకం.ఈ నేపథ్యంలో గ్రామ దేవతకు ప్రముఖ నాయకురాలు కాసాని పద్మ బోనం ఎత్తుకుని గ్రామ వీధుల్లో భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఆమె వెంట అశ్వారావుపేట మున్సిపాలిటీ దీ=వా పార్టీ కౌన్సిలర్, ప్రముఖ వైద్యురాలు డా. భూక్యా ఉదయ జ్యోతి కూడా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

**ఆషాడ మాస విశిష్టత**

ఆషాడ మాసంలో గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంప్రదాయం. అమ్మవారికి బోనం సమర్పిస్తే అనారోగ్యాలు తొలగి, గ్రామంలో సుఖశాంతులు నెలకొంటాయని పెద్దల నమ్మకం. ఈ నెలంతా గ్రామాల్లో బోనాలు, పూజలు, అన్నదానాలు జరుగుతాయి.

**దైవాంశతో సాగిన ఊరేగింపు**

ఉదయం నుండే గ్రామంలో కోలాహలం నెలకొంది. మహిళలు కొత్త చీరలు ధరించి, తలపై బోనాలు, పసుపు కుంకుమతో అలంకరించుకుని "బోలో బోనాలమ్మా" నినాదాలతో ఆలయానికి చేరుకున్నారు. డోలు, మంగళ వాయిద్యాలతో వాతావరణం భక్తిమయంగా మారింది. కాసాని పద్మ మాట్లాడుతూ, "అమ్మవారి కృపతో గ్రామంలోని ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు ఉండాలని, రైతులకు మంచి వర్షాలు పడి పంటలు పండాలని కోరుకున్నాం" అని అన్నారు.డా. ఉదయ జ్యోతి మాట్లాడుతూ, "ఇలాంటి సాంప్రదాయాల ద్వారానే మన సంస్కృతి నిలబడుతుంది. ప్రజలందరూ భక్తితో పాల్గొనడం అభినందనీయం" అని తెలిపారు.

**అన్నదానం – ప్రత్యేక పూజలు**

బోనాల అనంతరం గ్రామంలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు స్థానిక పెద్దలు తెలిపారు. సాయంత్రం గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు, హారతి ఇచ్చి భక్తులు ప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్థానికులు, మహిళా సంఘాల సభ్యులు, పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితుల సమస్యలు పరిష్కరించండి

● మంత్రి పొంగులేటికి వినతిపత్రం అందజేత



**చర్ల, జూలై 19 :(ప్రజాజ్యోతి):** చర్ల మండలంలోని దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కాంగ్రెస్ ఎస్సీ సెల్ డివిజన్ నాయకుడు మేడబత్తిన వాసు తీసుకెళ్లారు.భద్రాచలంలో అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా పర్యటించిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత కాలనీల అభివృద్ధి, నివాస స్థలాల సమస్యలు, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, భూ సమస్యలు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దళిత కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మేడబత్తిన వాసు మాట్లాడుతూ చర్ల మండలంలోని దళితుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆకారపు పవన్, చంటి, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రునికి అండగా స్నేహితులు

● కష్టకాలంలో సహచరుల రూ.50 వేల ఆర్థిక సాయం మిత్రునికి అండగా స్నేహితులు



**చర్ల, జూలై 19 :(ప్రజా జ్యోతి):** స్నేహం అంటే కేవలం పాఠశాల జ్ఞాపకాలు మాత్రమే కాదని ఆపదలో అండగా నిలవడమే నిజమైన స్నేహమని చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్ఎస్‌సీ-2000 బ్యాచ్ విద్యార్థులు మరోసారి చాటిచెప్పారు. చర్ల మండలంలోని గొమ్ముగూడెం గ్రామానికి చెందిన చర్ల ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఎస్ఎస్ సి -2000 బ్యాచ్ విద్యార్థి కురిచేటి రాఘవేంద్రరావు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న అతని బాల్య మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్ననాటి నుంచి కలిసి చదువుకుని స్నేహబంధాన్ని కొనసాగిస్తున్న సహచరులు స్వచ్ఛందంగా తమ మిత్రులందరు విరాళాలు సేకరించి ఆదివారం రాఘవేంద్రరావు నివాసానికి వెళ్లి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ జీవితంలో కష్టసుఖాలు సహజమేనని అయితే కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని అన్నారు. చిన్ననాటి నుంచి తమతో కలిసి పెరిగిన రాఘవేంద్రరావు ప్రస్తుతం అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని ప్రతి ఒక్కరూ తమవంతు సహాయాన్ని అందించాలని ముందుకు వచ్చారని తెలిపారు. తమ సహాయం పెద్దది కాకపోయినా ఆయన కుటుంబానికి కొంత ఊరట కలిగిస్తుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు .రాఘవేంద్రరావు త్వరగా కోలుకుని మునుపటిలా ఆరోగ్యంగా ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవించాలని ఆకాంక్షించారు. స్నేహబంధం అనేది కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకుండా అవసరమైన సమయంలో అండగా నిలబడటంలోనే దాని గొప్పతనం ఉందని చెప్పారు.ఆర్థిక సాయం అందుకున్న రాఘవేంద్రరావు, ఆయన కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో తమను ఆదుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన బాల్య మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ఈ సహాయం తమకు ఆర్థికంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని స్నేహితుల ప్రేమాభిమానాలు జీవితాంతం మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో బడుగు రాజు, మాణిక్యాలరావు, నవీన్, మీసాల సతీష్, శోభన్ బాబు, పాపారావు, చింతా సతీష్, ఆర్. సతీష్, బాలకృష్ణ, పూజారి రమణయ్య, రవికుమార్, జనార్ధన్, జోగారావు, టి. రాజేష్ కుమార్ , రమణాచారి, నరసింహమూర్తి తదితర సహచర మిత్రులు పాల్గొన్నారు.

## సూర్యారావు మృతికి కూసంపూడి నివాళి



**సత్తుపల్లి జూలై 19(ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ కానిస్టేబుల్ పెద్దిరెడ్డి సూర్యరావు గుండెపోటుతో ఆదివారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,14 వార్డ్ కౌన్సిలర్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని, కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఓగ్గు జగ్గారెడ్డి, అయినంపూడి సత్యనారాయణ , తడకమల్ల, ప్రకాష్ రావు, కాలనేని కాంతారావు, క్లబ్ వెంకటేశ్వరరావు, మిద్దె శీను బాబు తదితరులున్నారు.

## నూతనంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలం అధ్యక్షుడిగా ఎన్నికైన రావులపల్లి నరసింహారావు



ఘనంగా సన్మానించిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు

**అశ్వాపురం, జూలై 19, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేయబడిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రావులపల్లి నరసింహారావుకు మీడియా మిత్రులు శాలువాగప్పి,పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రావులపల్లి నరసింహారావు మాట్లాడుతూ మీడియా మిత్రుల సంక్షేమ కోసం తన వంతుకు తను చేస్తానని స్థలము ఇల్లు లేని మీడియా మిత్రుల సమస్యను శాసనసభ్యు లు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్తానని, అశ్వాపురం లో జర్నలిస్టుల కార్యాలయం కు కావలిసిన స్థలం సమస్యను కూడా పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్తానని సముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కె.వి.రెడ్డి, రామిరెడ్డి, అప్పన మురళి కల్లూరు నరసింహారావు, గంగరాజు, రవి,ఏకాంబరం, వెంకట్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజాప్రతినిధులపై వచ్చిన వార్తలపై వివరణ



**పాల్వంచ, జూలై 19, ప్రజా జ్యోతి :** 11వ డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్షకు సంబంధించిన వార్తలపై సీపీఐ నాయకులు ఆదివారం పాల్వంచలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులకు సంబంధించిన వార్తలు ప్రచురించే సమయంలో పూర్తి సమాచారం ఆధారంగా రాయాలని కోరారు. కార్పొరేటర్‌పై వచ్చిన ప్రచారంపై తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. కార్పొరేటర్ పడాల ఆకాంక్ష మాట్లాడుతూ, కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లిన సమయంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా మాత్రమే కలిశానని చెప్పారు. దీనికి రాజకీయ సంబంధం లేదని స్పష్టం చేశారు. మరో పార్టీ ప్రజాప్రతినిధిని కలవడంలో ఎలాంటి అభ్యంతరం లేదని, తన భేటీని పార్టీ మార్పుగా ప్రచారం చేయడం సరైంది కాదని అన్నారు. అవసరమైతే ఈ అంశంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిగంటి శ్రీనివాస్, వి. పూర్ణచంద్రరావు, నేరెళ్ల రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 23న తీజ్ పండుగ నిర్వహించాలి

టేకులపల్లి మండల సమావేశంలో నిర్ణయం



**టేకులపల్లి,జూలై 19 ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని జై సేవాలాల్--జై జగదంబ దేవి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉమ్మడి పంచాయతీ సర్పంచులు, తండాల నాయక్--కార్బరీలు, రాజకీయ నాయకులు, విద్యావంతులు, మేధావుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రావణమాసంలో జరిగే బంజారా గిరిజనుల ప్రధాన పండుగ తీజ్‌ను మండలంలోని అన్ని తండాల్లో ఒకే తేదీన నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఆగస్టు 14న ఘవ్ గాలేరు, ఆగస్టు 15న తీజ్ బోయోరో ప్రారంభించి, ఆగస్టు 23న కాడావో--తీజ్ (వేరాయోరో) నిర్వహించాలని ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తీజ్ పండుగ బంజారా మహిళల భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతి పట్ల ప్రేమ, కుటుంబ సౌభాగ్యం, ఐక్యతకు నిదర్శనమైన ఈ పండుగను ప్రతి తండాలో ఐక్యంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జై మేరమా యాడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్త భూక్య గన్నా నాయక్, మంతు సేవాలాల్ మహారాజ్, భూక్య దళ్ సింగ్ నాయక్, బానోత్ మోతిలాల్ నాయక్, మాను నాయక్, బోడ మంచా నాయక్, భూక్య కిషోర్ సింగ్ నాయక్, బోడ పుణ్య గంగా నాయక్, భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, హలవత్ స్వామి నాయక్, బొడా మోతిలాల్ నాయక్, మూడ్ బిచ్చు నాయక్, మూడ్ రమేష్, హమాలీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

ఇళ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల విలువైన ప్రాంతాలను గుర్తించినట్లుగా వివరించారు. అధునాతన సౌకర్యాలతో పది అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టి పేదలకు అందిస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ యజ్ఞంలా కొనసాగుతుందని వివరించారు. రెండో విడతలో ప్రకటించిన 2.5 లక్షల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా నగరంలో లక్ష ఇళ్లు నిర్మిస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించిన ప్రభుత్వం, ఇప్పుడు హైదరాబాద్ నగరంతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల సొంతింటి కలను



కూడా సాకారం చేయబోతోందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వాల మాదిరిగా నగరానికి దూరంగా కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కుటుంబాల జీవనోపాధికి, పిల్లల చదువులకు, ఉద్యోగాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గతేడాది మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో రెండు లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, లక్షలాది కుటుంబాలు ఇప్పటికే గృహప్రవేశం చేసినట్లు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో 2.50 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్లు కలిపి మొత్తం 3.50 లక్షల కొత్త ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని, గతేడాది మంజూరు చేసిన 4.50 లక్షల ఇళ్లతో కలిపి మొత్తం 8 లక్షలకు పైగా పేద కుటుంబాల జీవితాల్లో సొంతింటి వెలుగులు నింపుతున్న ప్రజా ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

## ఖమ్మంలో సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమ

మొదటిపేజీ తరువాయి..

గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ పరిశ్రమను నిర్మించింది. దీనిని నేడు ప్రారంభించడానికి సంస్థ కావాల్సిన ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లోని సీతంపేటలో పరిశ్రమ నెలకొల్పిన గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ అంజనాపురంలో సమీకృత పరిశ్రమ స్థాపనకు ముందుకు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం 113.5 ఎకరాలను కేటాయించింది. రూ.300 కోట్ల పెట్టుబడితో సంస్థ ఈ పరిశ్రమను ఏర్పాటు చేసింది. దీని ద్వారా 700 మంది వరకు ఉపాధి పొందనున్నారు. ఇందులో ఇప్పటికే నర్సరీ కార్యకలాపాలు మొదలుపెట్టి మూడు లక్షల మొక్కలు పెంచుతున్నారు. 1.40 లక్షల మొక్కలను రైతులకు సరఫరా చేశారు. ఈ పరిశ్రమ పరిధిలోకి సంగారెడ్డి జిల్లాతోపాటుగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాలోని 12 మండలాలు కేటాయించారు.ప్రైవేటు సమీకృత ఆయిల్‌పామ్ పరిశ్రమతో రాష్ట్రంలో సంఖ్య నాలుగుకు చేరుతుంది. రాష్ట్రంలో ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అప్పారావుపేటలో గంటకు 90 టన్నులు, అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, సిద్దిపేట జిల్లాలో నర్మెటాలో గంటకు 30 టన్నుల సామర్థ్యం ఉన్న పరిశ్రమలున్నాయి. అంజనాపురం కర్మాగారం గంటకు 15 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. ఇంకా మరో ఆరు కర్మాగారాలు కల్లూరుగూడెం(ఖమ్మం), ఇంచర్ల(ములుగు), బీచ్ పల్లి(గద్వాల), పెద్దరాత్‌పల్లి(పెద్దపల్లి), సంకిరెడ్డిపల్లి(వనపర్తి), యాచారం(నల్గొండ)లలో నిర్మాణాలలో ఉన్నాయి. అయితే ఈ ఏడాది చివరి నాటికి వీటిని పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు మంచి విత్తనాలను అందించే విధంగా అంజనాపురంలో సీడ్‌గార్డెన్ అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైబ్రిడ్ రకాలు, స్వల్పకాలంలో ఎక్కువ దిగుబడి వచ్చేలా, అంతర్గత పంటలకు అవకాశం ఉండే విత్తనాలు తయారు చేయవచ్చు. మలేసియా కంపెనీ భాగస్వామ్యంతో గోద్రెజ్ సీడ్ గార్డెన్ ఏర్పాటు చేస్తుండటం దేశానికి తలమానికమని తెలిపారు.

## ఫీజు వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలి

స్కూల్ నోటీస్ బోర్డులు, వెబ్‌సైట్లలో ఉంచాలి

ఆడిట్ రిపోర్టులను ఆన్‌లైన్‌లో సమర్పించాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే షోకాజ్ నోటీసులు

కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ విద్యాశాఖ

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల కట్టడికి చర్యలు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు పాఠశాల విద్యాశాఖ అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత 2026-27 విద్యా సంవత్సరంలో ఆయా స్కూళ్లు వసూలు చేస్తున్న ట్యూషన్ ఫీజు వివరాలను తరగతుల వారీగా పాఠశాల నోటీసు బోర్డుల్లో, అలాగే వారి అధికారిక వెబ్‌సైట్లలో స్పష్టంగా ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ శనివారం కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఫీజుల వివరాల ప్రదర్శనతో పాటు.. గత రెండేళ్లకు



(2023-24, 2024-25) సంబంధించిన వార్షిక పరిపాలనా నివేదికలను, చార్టర్డ్ అకౌంటెంట్ ధ్రువీకరించిన ఆడిట్ రిపోర్టులను ఈ నెల 30వ తేదీలోపు విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో జారీ చేసిన జీవో నంబర్ 1 ప్రకారం ఏటా ఆడిట్ నివేదికలు ఇవ్వడం నిబంధన అయినప్పటికీ.. గతంలో దీనిపై పర్యవేక్షణ లోపించింది. అయితే ఈసారి మాత్రం నివేదికలు ఇవ్వని స్కూళ్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి.. కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవోలు, ఆర్‌జేడీలను విద్యాశాఖ ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో ఏటా ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతుండటంతో తల్లిదండ్రుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావడానికి కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే సిద్ధమైన ముసాయిదా బిల్లు ప్రకారం.. ప్రతి 2 ఏళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ఫీజు పెంచుకునే వెసులుబాటు ఉంటుంది. త్వరలోనే ఈ ముసాయిదాపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి.. కేబినెట్ భేటీలో చర్చించిన తర్వాత అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టనున్నారు. వచ్చే 2027-28 విద్యాసంవత్సరం నాటికి ఈ ఫీజు నియంత్రణ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తేవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుత విద్యాశాఖ చర్యలు ప్రైవేట్ పాఠశాలల్లో జవాబుదారీతనాన్ని పెంచుతాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సాంస్కృతిక శోభతో వైభవంగా జరిగిన శ్రీ జగన్నాథ రథయాత్ర

శేరిలింగంపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి): హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో జూలై



19న కోకాపేటలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. శ్రీ జగన్నాథ బలదేవ సుభద్ర విగ్రహాలను అందంగా అలంకరించి రతాన్ని అన్ని వర్గాల భక్తులు ఉత్సాహంతో లాగి ఊరేగింపు అంతట సంకీర్తనలతో మారు మ్రోగాయి. కోకాపేట లోని గోల్డెన్ మైల్ లేఅవుట్ రోడ్డులో ఉన్న ట్రైన్ లైట్ వద్ద ఇస్కాన్ స్థాపనచార్యులు శ్రీల ప్రభుపాద పేరిట రథానికి తొలి అడుగుతో యాత్ర మొదలైంది. అదేవిధంగా కోకాపేట వీధుల గుండా రాజ పుష్ప అట్రియ గోల్డెన్ మైల్ రోడ్డు మీదుగా సాగి నార్సింగ్ హరే కృష్ణ హెరిటేజ్ టవర్ వద్ద ముగిసింది. భక్తులు నిర్దేశించిన ప్రాంతంలో పూజలు అర్చనాలు నిర్వహించారు. చాలామంది కొబ్బరికాయలు పూలు పండ్లు వంటి పవిత్ర వస్తువులను సమర్పించారు. రంగురంగుల లైట్లు వ్యవస్థ వంటి ఆధునిక భద్రతా సదుపాయాలు కూడా ఉన్నాయి. సాంప్రదాయ నైపుణ్యానికి ఆధునికంగా ఇంజనీరింగ్ కు కలబోతు గా ఇది నిలిచింది. 500 మందికి పైగా భక్తులు కలిసి రతాన్ని లాగుతూ సామూహిక అంకితభ భావాన్ని చాటారు. వాలెంటర్లు అనౌన్స్మెంట్



వ్యవస్థ భద్రత బృందాలు ఇందుకు తోడ్పడ్డాయి. ప్రారంభోత్సవ పూజ ప్రతిమ హారతి గన్యుల చేత చీపురు పట్టే సాంప్రదాయ వేడుకతో కార్యక్రమం మొదలయింది. న్యాయమూర్తి సుద్దాల చలపతి రావు తెలంగాణ హైకోర్టు ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యే రాజేంద్రనగర్ సుదర్శన్ రెడ్డి అడ్వకేట్ జనరల్ ముంగి జైపాల్ రెడ్డి టి పి సి సి అధికార ప్రతినిధి రాజేందర్ నగర్ విశిష్ట ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హరే కృష్ణ మూవ్ మెంట్ హైదరాబాద్ అధ్యక్షులు అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రాంతీయ అధ్యక్షులు అయినా హిజ్ గ్రేస్ శ్రీమాన్ సత్య గౌర చంద్రదాస్ ప్రభు జి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వేలాదిమంది భజనలు ప్రార్థనలు వేద సాహిత్య



పంపిణీలో పాల్గొన్నారు. బాసిల్ ఫుడ్స్ స్కూల్ పిల్లల నాటికలు రంగవల్లులు కటాలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలు మరింత శోభనిచ్చాయి. 20వేల మందికి పైగా ప్రసాదం వడ్డించారు. బాణాసంచా ప్రదర్శన సాయంత్రం వేడుకకు మరింత సందడి తెచ్చిందని తెలిపారు. రథయాత్రలో పాల్గొనడం అంటే నేరుగా శ్రీకృష్ణుడితో సాంగత్యం పొందడమే నని విశ్వగురు శ్రీల ప్రభుపాద చెబుతారు. రక్తంపై ఉన్న భగవానుడిని దర్శించిన తాళ్లు లాగుతూ కొంచెం సేవ చేసినా కీర్తనలో పాల్గొన్న గొప్ప ఆధ్యాత్మిక ఫలితం లభిస్తుంది అని వారు తెలిపారు.

# ఫిఫా వరల్డ్ కప్ 2026 విజేతగా స్పెయిన్

డామినేట్ చేసినప్పటికీ స్కోరు బోర్డు మాత్రం కేవలం 1-0 గానే నిలిచింది. అర్జెంటీనా ఓటమికి మెయిన్ రీజన్ కెప్టెన్ లియోనెల్ మెస్సిపై అతిగా డిపెండ్ అవ్వడమే. ఈ మ్యాచ్ లో స్పెయిన్ డిఫెండర్లు మెస్సిని కంప్లీట్ గా లాక్ చేశారు. టోర్నీలో ఆల్రెడీ ఎయిట్ గోల్స్ కొట్టిన మెస్సి, ఈ ఫైనల్ లో కేవలం 0.04 ఎక్స్-జీ (ఇ+) మాత్రమే నమోదు చేసి ఒక్క కీ పాస్ కూడా ఇవ్వలేకపోయాడు. ఫస్ట్ 15 మినిట్స్ లో మెస్సి కేవలం ఒకే ఒక్క టచ్ తో గ్రౌండ్ లో కేవలం ఒక స్పెక్టేటర్ లా ఉండిపోయాడు. స్పెయిన్ మిడ్‌ఫీల్డ్ మ్యాచ్ టెంపోను కంప్లీట్ గా కంట్రోల్ చేస్తూ బాల్-విన్నింగ్ స్కిల్స్ తో అర్జెంటీనాకు అస్సలు పొసెషన్ ఇవ్వలేదు. మ్యాచ్ సెకండ్ హాఫ్ స్టాపేజ్ టైమ్ థర్డ్ మినిట్ లో అర్జెంటీనా ప్లేయర్ ఎంజో ఫెర్నాండెజ్, పావు కుబార్సిపై చేసిన ఫౌల్ కు సెకండ్ ఎల్లో కార్డ్ రావడంతో ఓవరాల్ గా రెడ్ కార్డ్ తో గ్రౌండ్ నుంచి బయటకు వెళ్ళిపోయాడు. ఒక ప్లేయర్ తగ్గిన తర్వాత అర్జెంటీనా డిఫెన్స్ వీక్ అయింది. ఎక్స్ట్రా టైమ్




సెకండ్ హాఫ్ సిక్స్ మినిట్ లో ఫెర్రాన్ టోర్రెస్ ఈ అడ్వాంటేజ్ ను యూజ్ చేసుకుని బాల్ ను నెట్ రూఫ్ లోకి పంపి గోల్ కొట్టాడు. అంతకుముందు హాఫ్ టైమ్ లోనే కీ డిఫెండర్ లిసాండ్రో మార్టినెజ్ ఇంజరీ వల్ల బయటకు వెళ్లడం అర్జెంటీనా బ్యాలెన్స్ ను దెబ్బకొట్టింది. కోచ్ స్కలోని 38 ఏళ్ల వెటరన్ నికోలస్ ఒటామెండిని ఫీల్డ్ లోకి దించినా ఫలితం లేకపోయింది. టోర్నమెంట్ లో అంతకుముందు 19 గోల్స్ కొట్టిన పవర్‌ఫుల్ అర్జెంటీనా అటాక్, ఈ ఫైనల్ మ్యాచ్ రెగ్యులేషన్ టైమ్ లో ఒక్క షాట్ కూడా టార్గెట్ పైకి కొట్టలేకపోయింది. టోటల్ మ్యాచ్ లో అర్జెంటీనా కేవలం టూ షాట్స్ మాత్రమే కొట్టగా, స్పెయిన్ ఏకంగా 20 షాట్లు కొట్టింది, అందులో 12 టార్గెట్ పైనే ఉన్నాయి. స్పెయిన్ 1.94 ఎక్స్-జీ నమోదు చేయగా అర్జెంటీనా కేవలం 0.17 కే పరిమితమైంది. ఈ మైండ్ బ్లాకింగ్ పర్ఫార్మెన్స్ తో స్పెయిన్ సరికొత్త ఫుట్‌బాల్ కింగ్ లా అవతరించింది. చివర్లో కప్పును ఆతిథ్య దేశమైన అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్.. స్పెయిన్ జట్టుకు అందించారు.

# ప్రజల దగ్గరకు వెళ్ళండి

మొదటిపేజీ తరువాయి..

నేతలెవరూ గాంధీ భవన్‌కి రావొద్దు అని రేవంత్ ఆదేశించినట్లు సమాచారం. ఇకపై కాంగ్రెస్ నేతలు, ఇంఛార్జి మంత్రులూ.. తమ నియోజకవర్గాలకు వెళ్లి.. ప్రజలతో కలిసి.. ౹ాసర్ ప్రక్రియ సజావుగా జరిగేలా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేలా చూడాలని సీఎం రేవంత్ ఆదేశించినట్లు సమాచారం. ఇటీవల కాంగ్రెస్.. ఎమ్మెల్యేలు, మంత్రుల పనితీరుపై రిపోర్టు తెప్పించినట్లు తెలిసింది. అందులో.. 42 నియోజక వర్గాల్లో బాగానే పనిచేస్తుంటే.. 20 నియోజకవర్గాల్లో పనితీరు అంతంత మాత్రంగా ఉందనీ, 4 నియోజకవర్గాల్లో అస్సలు సంతృప్తిగా లేదని రిపోర్ట్ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ రిపోర్టుపై అసంతృప్తి వ్యక్తం చేసిన రేవంత్.. కొందరు నేతలు పనిచెయ్యట్లేదని రుసరుసలాడినట్లు తెలుస్తోంది. ఇకపై కాంగ్రెస్ నేతలంతా ప్రజలతో కనెక్ట్ అయ్యి ఉండాలనీ.. నిరంతరం తమ నియోజకవర్గాలపై సమీక్షలు జరపాలని సీఎం ఆదేశించినట్లు తెలిసింది. ఎంపీలు పార్లమెంట్ సమావేశాలకు వెళ్లే ఎంపీలు కూడా.. నిరంతరం సమీక్షలు జరుపుతూనే ఉండాలి అని రేవంత్ ఆదేశించినట్లు తెలిసింది. ఇంఛార్జిలుగా వ్యవహరించే వారు పనిచెయ్యకపోతే, వారిపై చర్యలు ఉంటాయనీ, జులై 30న రివ్యూ ఉంటుందని రేవంత్ చెప్పినట్లు తెలిసింది. ఇటీవల ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్.. వరుసగా అనేక అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. సరూర్‌నగర్ సభకు నిరుద్యోగులు భారీ సంఖ్యలో వచ్చారు. అంతకు ముందు.. రక్త దానం ద్వారా.. సరికొత్తగా నిరసన చేపట్టి.. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బంది కలిగేలా బీఆర్ఎస్ వర్కవుట్ చేస్తోంది. రైతుల సమస్యలు, భూముల అంశాలు, ఉద్యోగాలు, అవినీతి అంశాలు.. ఇలా అనేక సమస్యలపై ఎప్పటికప్పుడు బీఆర్ఎస్.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి బలంగా తిప్పికొట్టే నేతలు కతనిపించట్లేదు. అప్పుడప్పుడూ సీఎం రేవంత్, డీసీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క లాంటి వారు మాత్రమే కౌంటర్లు ఇస్తున్నారు. ఐతే.. ప్రజల్లోకి ప్రభుత్వం పట్ల పాజిటివ్ కంటే.. నెగెటివ్ ప్రచారమే ఎక్కువగా వెళ్తోందనీ.. ఇలాగే ఊరుకుంటే.. క్రమంగా కాంగ్రెస్ పార్టీకి బ్యాడ్ నేమ్ వస్తుందని పార్టీలో అంతర్గత చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా.. క్షేత్రస్థాయిలో నేతలు.. ప్రజలకు దూరంగా ఉంటూ.. వారి సమస్యల్ని పట్టించుకోవట్లేదని తెలుస్తోంది. అందుకే సీఎం రేవంత్.. ఈ ప్రక్షాళన చర్యలు మొదలుపెట్టినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీకి ఇంకా రెండున్నరేళ్ల టైమ్ కూడా లేదు. చివరి సంవత్సరం ఎన్నికల హడావుడే ఉంటుంది. కాబట్టి.. ఏం చేసినా ఏడాదిన్నర లోపే చెయ్యాలి. ఏం చేశామో చెప్పుకునేందుకు తమ దగ్గర చేసినవి కళ్ల ముందు కనిపిస్తూ ఉండాలి. లేదంటే.. ప్రతిపక్షాలు ప్రభుత్వ వ్యతిరేకతను పెంచే ప్రమాదం ఉంది. ఇదివరకు బీఆర్ఎస్ ఇలాగే నష్టపోయింది. కాంగ్రెస్ దుమ్మెత్తిపోసి, అధికారంలోకి రాగలిగింది. ఇప్పుడు బీఆర్ఎస్ అదే పని చేస్తోంది. కాంగ్రెస్ బలంగా తిప్పికొట్టకపోతే, అది ఆ పార్టీకి నష్టం కలిగించే ప్రమాదం ఉందని అంతర్గత చర్చ జరుగుతోందని సమాచారం.

## లైంగిక వేధింపుల కలకలం..

మొదటిపేజీ తరువాయి..

పంపినట్లుగా సదరు మహిళ తన ఫిర్యాదులో పేర్కొంది. గదిలోకి బలవంతంగా లాక్కెల్లి



లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని సదరు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ వేధింపుల వ్యవహారంపై ఆమె శనివారం అత్తాపూర్ పోలీసు స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా ట్రైనీ ఐపీఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డిపై అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై లీగల్ విచారణ చేపట్టిన పోలీసులు, కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. దేశ రక్షణ బాధ్యతలు చేపట్టబోయే కాబోయే ఉన్నతాధికారుల శిక్షణా కేంద్రంలోనే ఇలాంటి ఘటన వెలుగుచూడటం టెక్ వర్గాల్లో, పోలీస్ శాఖలో పెద్ద చర్చనీయాంశంగా మారింది

## అవినీతి అక్రమాలకుఆజ్యం పోస్తున్న జిసిసి డివిజన్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర అధ్య క్షుడు గోడం గణేష్

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 19, (ప్రజా జ్యోతి) గిరిజన సహకార సంస్థ (జి సిసి) డివిజనల్ మేనేజర్ గు డిమల్ల సందీప్ కుమార్ (ఇ న్చార్జ డివిజనల్ మేనేజర్, హార్టికల్చర్) ని వెంటనే విధు ల నుండి తొలగించి, తగిన శాఖాపరమైన విచారణ జరి పి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణే ష్ డిమాండ్ చేశారు. ఆది వారం పలువురు తుడుం దెబ్బ నాయకులతో కలిసి మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తూ అవినీతి అక్ర మాలకు పాల్పడుతు న్నార ని . ఆయన వెంటనే విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశా రు. ప్రభుత్వ నిబంధనల ప్ర కారం గిరిజన ఆశ్రమ పా ఠ శాలలు, వసతిగృహాలలో ఉండే విద్యార్థులకు నాణ్య మైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం భోజన వసతి క ల్పించాల్సి ఉంది కానీ, ఇక్క డ నాలుగు జిల్లాలకు ఇన్ చార్జ్‌గా వ్యవహరిస్తున్న గిరి జన సహకార సంస్థ (జిసిసి) డివిజనల్ మేనేజర్ గుడి మ ల్ల సందీప్ కుమార్,ఒక ఐ ఏ యస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీ సర్ కళ్ళు గప్పి టెండర్స్ ప్రొసీడింగ్స్ స్వయం గా త యారు చేసి నమ్మించి సం తకాలు తీసుకొని తీవ్ర అక్ర మాలకు పాల్పడుతున్నార ని అన్నారు. నాణ్యత లేని శాయం కారం పొడి వంటి వ స్తువులను టెండర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, నిబం ధనలకు విరుద్ధంగా ప్రొసీ డింగ్ కాపీలలో చేర్చారని ఆయన ఆరోపించారు. త మ స్వలాభం కోసం ఆయా వస్తువులను ప్రొసీడింగ్స్ జా బితాలో చేర్చి, ఉన్నతాధి కారులను తప్పుదోవ పట్టిం చి, వారి ద్వారా తెలియకుం డానే సంతకాలు చేయించు కున్నారని పేర్కొన్నారు. టెం డర్




నిబంధనల ఉల్లంఘన, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభా వం పడే అవకాశం ఉందని, ఒకవేళ సదరు వస్తువులు టెండర్ పరిధిలో ఉన్నట్ల యితే, ఆ టెండర్ ఎవరికి ద క్కిందో వారి వద్ద నుంచే స రుకులను సేకరించాల్సి ఉం టుందని అలా కాకుండా, స దరు అధికారి స్వలాభం ఆ శించి ప్రైవేటు కాంట్రాక్టర్లతో (గుత్తేదా రులతో) కుమ్మక్కై, అతి తక్కువ ధరకు దొరికే, నాణ్యత లేని కారం పొడిని సరఫరా చేస్తున్నారని అన్నా రు. దీనివల్ల అమాయకులై న గిరిజన విద్యార్థుల ఆరో గ్యం తీవ్రంగా దెబ్బతినే ప్ర మాదం ఉందని అన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్య త్తును, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అవినీతికి పా ల్పడిన సదరు జీసీసీ డివిజ నల్ మేనేజర్ పై తక్షణమే శాఖాపరమైన విచారణ జరి పి, ఆయన ను విధుల నుం డి తొలగించాలని (సస్పెండ్ చేయాలని) కోరారు. ఈ స మావేశంలో గోడం గణేష్ (రాష్ట్ర అధ్యక్షులు, తుడుం దెబ్బ) తో పాటు వెట్టి మనో జ్ రాష్ట్ర నాయకులు అర్క శేషరావు తదితరులు పాల్గొ న్నారు. జిసిసి డివిజనల్ మేనేజర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967